18 సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
వ వసంతంలోకి ...
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
3 నవంబర్ 2024 | ఆదివారం | పేజీలు : 8

# చెరువులను సందర్శించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



బాలపూర్, మేజర్‌న్యూస్ ( నవంబర్ 02): మీర్‌పేట్ మున్సిపల్ కార్పోరేషన్‌లోని చందన చెరువు,

మిగతా 2లో



# నెల రోజుల్లో కులగనన పూర్తి కావాలి

- ఐటీ శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు
- కులగనల ద్వారా బడుగు బలహీన వర్గాలకు లాభం చేకూరుతుంది
- కులగణలలో ప్రతి కార్యకర్త ప్రజల్లోకి వెళ్లి క్షుణ్ణంగా వివరించాలి
- కులగణన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయి

శంషాబాద్, మేజర్ న్యూస్ (నవంబర్ 02) : తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని పద్మావతి గార్డెన్లో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టి యు ఎఫ్ డి సి చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో సామాజిక ఆర్థిక సాంఘిక విద్యా ఉపాధి రాజకీయ కుల గణనపై కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ శాసనసభ సమావేశాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, శాసన మండలి విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి, షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,, తదితర కాంగ్రెస్ నాయకులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చల్ల నరసింహారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇచ్చిన హామీ మేరకు కులగనన నిర్వహి ంచి స్థానిక సంస్థల్లో ఎన్నికలు నిర్వహించుటకు సమర్థమైంద ని అన్నారు. అందులో భాగంగానే ఈ నవంబర్ నెలలో పూర్తిగా సామాజిక ఆర్థిక విద్య ఉపాధి కులగణన కార్యక్రమం పూర్తి కావాలని కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్త పాల్గొని విజయవ ంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ఐటీ శాఖ మంత్రి వర్ధిల్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ...

మిగతా 2లో

# అనంతగిరి కార్తీకమాసం పెద్ద జాతర ఉత్సవాలకు స్పీకర్‌కు ఆహ్వానం



స్పీకర్‌కు ఆహ్వానం పలుకుతున్న అధికారులు,అర్చకులు.

వికారాబాద్,మేజర్‌న్యూస్(నవంబర్ 02)ః ఈ నెల 11 నుంచి 25 వరకు జరగనున్న అనంతగిరి శ్రీ అనంత పద్మనాభ కార్తీక మాస పెద్ద జాతరకు రావాలని రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు ఆలయ అధికారులు,అర్చకులు ఆహ్వానం పలికారు. వారి ఆహ్వానం మేరకు జాతరకు వస్తానని స్పీకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో నరేందర్,ఆలయ ధర్మకర్త,అర్చకులు,తదితరులున్నారు.

# మాడుగుల ప్రభుత్వాసుపత్రి వైద్య సిబ్బంది సేవలు అభినందనీయం



పిహెచ్‌సిలో వైద్య పరీక్షలు చేయించుకుంటున్న కొత్త పాండుగౌడ్

2 లో

## హెూంగార్డ్స్ అధికారులు కూడా పోలీస్ డిపార్ట్మెంట్

# (కుటుంబం)లో భాగమే...

- జిల్లా ఎస్పీ కే నారాయణరెడ్డి
- జిల్లాలోని హెూంగార్డులతో ప్రజాదర్బార్ నిర్వహించిన ఎస్పి



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ నారాయణ రెడ్డి.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (నవంబర్ 02)ఃహోంగార్డ్స్ అధికారులు కూడ పోలీస్ డిపార్ట్మెంట్(కుటుంబం)లో భాగమేనని జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి తెలిపారు. శనివారం ఆయన జిల్లా పోలీస్ కార్యాలయంలోని సమావేశమందిరం లో జిల్లా హోంగార్డ్స్ అధికారులతో దర్బార్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి ముందుగా హోంగా ర్డ్స్ అధికారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... హోంగార్డ్స్ అధికారులు కూడ పోలీస్ కుటుంబంలో భాగమేనన్నారు. ప్రతి ఒక్కరూ సమయపాలన పాటిస్తూ, క్రమశిక్షణతో మెలగాలని, తము పనిచేసే చోట్లలో అంకిత భావంతో పని చేయాలనీ సూచించారు. పోలీస్ డిపార్ట్మెంట్‌లో పనిచేసే ప్రతి అధికారిపై స్థాయి నుండి క్రింది స్థాయి వరకు కలసికట్టుగా, సమన్వయంతో కలసి

మిగతా 3లో

# 4 నుండి వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్
- వరి ధాన్యం సేకరణ సీఎంఆర్‌పై తీసుకోవాల్సిన చర్యలపై మంత్రి ఉత్తమ్ కుమార్ విసి ద్వారా సమీక్ష




వీసీలో మాట్లాడుతున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, తదితరులు.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(నవంబర్ 02)ఃజిల్లాలో నవంబర్ 4 నుండి తప్పనిసరిగా వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం ఖరీఫ్ సీజన్‌కు సంబంధించిన వరి ధాన్య సేకరణ, సిఎంఆర్ పై తీసుకోవలసిన చర్యలపై రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి,ప్రిన్సిపల్ సెక్రెటరీ డి.ఎస్. చౌహాన్, ఉన్నత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లు, పౌరసరఫరాల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఖరీఫ్ సీజన్ సంబంధించిన ధాన్యం సేకరణకు రాష్ట్రవ్యాప్తంగా కేంద్రాలు ఏర్పాటు చేసి దొడ్డు, సన్న బియ్యం రకాలను వేరువేరుగా సేకరించాలని అధికారులకు సూచిం చారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ...




కలెక్టరేట్ నుంచి వీసీలో పాల్గొన్న అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, సంబంధిత అధికారులు.

నవంబర్ 4వ తేదీ నుండి జిల్లా వ్యాప్తంగా రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ప్రణాళిక బద్ధంగా అన్ని చర్యలు చేపట్టాలన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మౌలిక సదుపాయాల కల్పనతో పాటు త్రాగునీరు, టెంట్లు, గోనె సంచులు, టార్పాలిన్ షీట్ లను సమకూర్చుకోవాలని అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో తేమ శాతాన్ని గుర్తించే పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలని, దొడ్డు, సన్న రకం ధాన్యాన్ని వేరువేరుగా సేకరించి మార్గదర్శకాలకు అనుగుణంగా గుర్తులను సూచించాలని ఆయన తెలిపారు. కలెక్టరేట్ నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా పౌరసరఫరాల అధికారి మోహన్ బాబు,జిల్లా మేనేజర్ విజయలక్ష్మి, వ్యవసాయ శాఖ అధికారి మోహన్ రెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి సారంగపాణి, డిప్యూటీ డిఆర్డిఓ సరోజ తదితరులు పాల్గొన్నారు.

# మాడుగుల ప్రభుత్వాసుపత్రి వైద్యులు సిబ్బంది సేవలు అభినందనీయం

**● గత ప్రభుత్వ హయాంలో పట్టించుకునేవారు లేక మాడుగుల వారానికి ఒకటి రెండు రోజులే ఐదు అందుబాటులో ఉండేవారు ● వైద్యులు అందుబాటులో లేక గతంలో ఓపికి 30 మంది కూడా రాకపోగా ప్రస్తుతం 100 నుండి 150 మంది వస్తున్నారు ● గతంలో ఒక్క డెలివరీ కేసు కూడా రాకపోగా ప్రస్తుతం ప్రతినెల మూడు నుండి ఐదు డెలివరీ కేసులు వస్తున్నాయి ● కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ఆరోగ్యానికి పెద్ద పీట వేస్తున్నారు ● మాడుగుల మాజీ ఎంపిటిసి కొత్త పాండు గౌడ్**

మాడ్గుల, మేజర్‌న్యూస్(నవంబర్ 02): తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తూ ముందుకు సాగుతున్నదని మాడ్గుల తాజా మాజీ ఎంపిటిసి సభ్యులు కొత్త పాండుగౌడ్ అన్నారు. గత బిఆర్‌ఎస్ ప్రభుత్వ హా యంలో మాడ్గుల మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పనితీరుపై అప్పటి స్థానిక ప్రజాప్రతినిధిగా ప్రజాశ్రేయస్సును కాంక్షించి పలుమార్లు తాను వైద్య ఆరోగ్యశాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్ళినప్పటికి గత పాలకులు పట్టించుకోలేదని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఆరోగ్య పరిరక్షణకు పాటుపడుతూ మాడ్గుల పిహెచ్‌సిలో 24 గంటలు వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉంటూ సేవలందించేలా చర్యలు చేపట్టినట్లు ఆయన వివరించారు. ఈ మేరకు మాడ్గుల పిహెచ్‌సి లో గతంలో కంటే మెరుగైన వైద్యసేవలందుతున్నట్లు స్థానికులు పాండుగౌడ్ దృష్టికి తేవడంతో శనివారం ఆయన పిహెచ్‌సిని సందర్శించి వైద్యులు డాక్టర్ మోహన్, డాక్టర్ శిల్పతో సాధారణ వైద్య పరీక్షలు చేయించుకుని ప్రజలకు అందుతున్న వైద్య సేవల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పాండుగౌడ్ మాట్లాడుతూ గతంలో సర్కారు దవాఖానాల పట్ల నమ్మకం సన్నగిల్లిన ప్రజలు మాడ్గుల పిహెచ్‌సికి రోజుకు కేవలం 20 నుండి 30మంది మాత్రమే వచ్చేవారు కాగా ప్రస్తుతం ఇద్దరు డాక్టర్లు, ఇతర వైద్య సిబ్బంది అందుబాటులో ఉండడం మూలంగా 100 మంది నుండి 150 మంది వరకు రోజు వివిధ చికిత్సల నిమిత్తం పిహెచ్‌సికి వస్తున్నారని వైద్యులు వివరించినట్లు తెలిపారు. అదేవిధంగా గతంలో ఒక్క డెలివరీ కేసు కూడ పిహెచ్‌సికి రాకపోయేదని, ప్రస్తుతం నెలలో మూడు నుండి 5 డెలివరీ కేసులు మాడ్గుల పిహెచ్‌సికి వస్తున్నట్లు ఆసుపత్రి వైద్యులు



పేర్కొన్నట్లు పాండుగౌడ్ చెప్పారు. ఈ ఆసుపత్రి పనితీరు గతం కంటే వంద శాతం మెరుగైన పురోగతి ఉండగా ప్రభుత్వం ద్వారా గడిచిన రెండేళ్ళ కాలంగా ఆసుపత్రి డైవలప్‌మెంట్ ఫండ్ విడుదల కాకపోవడం వల్ల ఆవరణ మొత్తం కంపచెట్లు, పిచ్చిమొక్కలతో అపరిశుభ్రంగా మారి రాత్రపూట పాములు, తేళ్ళ వంటి విషపురుగుల బెడదతో వైద్య సిబ్బంది గడుపుతున్నట్లు పాండుగౌడ్ వివరించారు. అంతేగాకుండ గత ప్రభుత్వ హాయంలో స్థానిక దాతలు సొంత నిధులతో సమకూర్చిన అంబులెన్స్ మెయింటనెన్స్‌కు సైతం నిధులు లేక కొందరు వైద్య సిబ్బంది తమ సొంత నిధులు వెచ్చిస్తున్నట్లు తెలిసిందిని పాండుగౌడ్ పేర్కొన్నారు. అదేవిధంగా మాడ్గుల పిహెచ్‌సిలో వైద్య సేవలకు అవసరమైన ఒక డాక్టర్, ఒక స్టాఫ్ నర్స్‌తో పాటు డెటా ఎంట్రీ ఆపరేటర్, వాచ్‌మెన్ పోస్టులు ఖాళీగా వున్నాయని, ఆయా సమస్యలను సత్వరమే పరిష్కరించి ప్రభుత్వ లక్ష్య సాధనకు కలిసికట్టుగా పనిచేస్తున్న మాడ్గుల పిహెచ్‌సి వైద్య సిబ్బందికి తోడ్పాటునందించేందుకు మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి ద్వారా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి దృష్టికి తీసుకెళ్ళనున్నట్లు పాండుగౌడ్ వివరించారు.

## ఎన్నికల విధానంపై ప్రత్యక్షంగా అవగాహన కల్పించడం అభినందనీయం

**● కుల్కచర్ల మండల విద్యాశాఖ అధికారి హబీబ్ అహ్మద్**



**ఓటింగ్‌లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న ఉపాధ్యాయులు.**

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (నవంబర్ 02)ః ఎన్నికల విధానంపై విద్యార్థులకు ప్రత్యక్షంగా అవగాహన కల్పించడం అభినందనీయమని కుల్కచర్ల మండల విద్యాశాఖ అధికారి హబీబ్ అహ్మద్ అన్నారు. శనివారం కుల్కచర్ల మండల కేంద్రంలోని శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో విద్యార్థులకు మాక్ పోలింగ్ (నమూనా ఎన్నికలు) నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఎంతో చక్కగా ఓటింగ్ ప్రక్రియలో పాల్గొని పాఠశాలలో తమ ఓటు హక్కుని వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి హబీబ్ అహ్మద్ మాట్లాడుతూ... విద్యార్థులకు బాల్యదశ నుంచే సమాజం పట్ల అవగాహన కల్పిస్తున్న పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సౌమ్య రెడ్డి, ఉపాధ్యాయ బృందం విజయ్ కుమార్ రెడ్డి, ఉపాధ్యా బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




నమూనా ఓటింగ్ ను పరిశీలిస్తున్న విద్యాశాఖ అధికారి. ఓటు వేస్తున్న విద్యార్థి.

## ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డిని సన్మానించిన శ్రీహరి ముదిరాజ్

మహేశ్వరం,మేజర్‌న్యూస్ (నవంబరు2): కందుకూరు ఆర్డీవోగా జగదీశ్వర్ రెడ్డిని శనివారం ఆర్డీవో కార్యాలయంలో ఆయనను సమాజ్‌వాది పార్టీ రాష్ట్ర నాయకులు కటికెల శ్రీహరి ముదిరాజ్ కలసి శుభాకాంక్షాలు తెలిపి శాలువాతో సన్మానించారు..



## రాజేంద్రనగర్ నియోజకవర్గంలో సమస్యల పరిష్కారానికి చొరవ

**– అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలోఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్**



గండిపేట్, మేజర్‌న్యూస్ (నవ ంబర్ 02) : రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని అన్ని మున్సిపాలిటీలకు సమానంగా నిధులు రప్పించి అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. శనివారం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని ఏడవ డివిజన్ పద్మ శ్రీ హిల్స్ లో రూ. 7 కోట్లతో సీసీ రోడ్డు పనుల శంకుస్థాపన కార్యక్రమాన్ని స్థానిక కార్పొరేట ర్ పద్మావతి పాపయ్య యాదవ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ.. రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని అన్ని ప్రాంతాలను సమాన దృష్టితో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఎవరికి ఎలాంటి సమస్యలు తలె త్తినా సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నా మన్నారు. మంచినీరు, రోడ్లు, వీధిదీపాలు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం వంటి అన్ని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మే యర్ మద్దెల లతా ప్రేమ్‌గౌడ్, కమిషనర్ శరత్ చంద్ర, సాగర్‌గౌడ్, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, కాలనీ అధ్యక్షులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేఎంసీలో పని చేస్తున్న కార్మికురాలు లింగాల లక్ష్మమ్మ

**– రూ.10 వేల ఆర్థిక సాయం అందించిన కమిషనర్ శరత్ చంద్ర**



సంతాపం తెలుపుతున్న దృశ్యం

గండిపేట్, మేజర్‌న్యూస్ (నవ ంబర్ 02) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో మున్సిపల్ కార్మికురాలిగా పని చేస్తున్న లింగాల లక్ష్మమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో ఆమె మృతికి స్పందించిన కార్పోరేషన్ కమిషనర్ శరత్ చంద్ర రూ. 10 వేల తక్షణ ఆర్థిక సాయాన్ని అందజేశారు.

## చెరువులను సందర్శించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

*మొదటిపేజీ తరువాయి...*

మంత్రాల చెరువులను మాజీ మంత్రి , ఎమ్మేల్యే సబితాఇంద్రారెడ్డి సందర్శించారు. శనివారం మున్సిఫల్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధుల తో కలిసి పరిశీలించిన అనంతరం ఎమ్మేల్యే మాట్లాడుతూ... చెరువులలో దుర్వాసన వస్తుందని, గుర్రపు డెక్కతో చుట్టుప్రక్కల వారికి దోమలు, క్రిమికీటకాదులతో అనేక ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. నీటి శుభ్రత కు యంత్రాన్ని అందించాలని ఎండీఏను కోరారు. చెరువుల పరిశుభ్రంగా ఉంచుకోవల్సిన అవసరం ఎంతైనా ఉందని సబితారెడ్డి అన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్‌రెడ్డి,ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్‌రెడ్డి, పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి, కమీషనర్ జ్ఞానేశ్వర్, డీఈ వెంకటన్న, ఆర్వో చంద్రశేఖర్‌రెడ్డి, మహిళా అధ్యక్షురాలు సునీత, బోయపల్లి రాజశేఖర్‌రెడ్డి, పోరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, సిద్దాల భరత్, రమన్,జంగయ్య, సోషల్ మీడియా కన్వీనర్ వీరారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నెల రోజుల్లో కులగనన పూర్తి కావాలి

*మొదటిపేజీ తరువాయి...* రాష్ట్రంలో కులగల నిర్వహిస్తే అర్హులైన అందరికీ ఫలాలు అందుతాయని తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ప్రజలందరూ ఆశిస్తున్నారు అందులో భాగంగానే నవంబర్ నెలలో పూర్తి కులగలను జరగాలని ముఖ్యమంత్రి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని సందర్భంగా ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొని క్షుణ్ణంగా ప్రజల్లోకి వెళ్లి కులగలను సహకరించి విజయవంతం చేయాలని కొనిచ్చారు. ప్రభుత్వ ఫలాలు ప్రజలకు అర్హులైన వారికి అందడానికి తప్పనిసరి అని రాహుల్ గాంధీ భారతీయుడు యాత్రలో హామీ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల గారంటులో ఒకటిగా చేస్తున్నారని ఈ సందర్భంగా అన్నారు. బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం ఈ కులగలను ఎంతో ఉపయోగపడుతుందని మంత్ర శ్రీధర్ బాబు అన్నారు. పేద ప్రజల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఎన్నో పథకాలను రూపొందిస్తుంది ఆ ఫలాలు నంది పంచుకోవడానికి కులగణనలో బీసీ సామాజిక వర్గాలకు అత్యధికంగా న్యాయం జరగబోతుందని అన్నారు. స్థానిక సంస్థల్లో గ్రామపంచాయతీలు మున్సిపాలిటీలో ఎక్కువ భాగం బీసీ వర్గాలు లాభపడబోతున్నాయని అన్నారు. సమగ్ర సామాజిక సర్వే నిర్వహించుటకు ప్రతి కార్యకర్త తోడ్పాటు అందించాలి ఈ నవంబర్ లోపు ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని ఆయన ఈ సందర్భంగా అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రతి ఒక్కరికి అండగా ఉంటూ రాష్ట్ర అభివృద్ధి కోసం పాటుపడుతుందని అన్నారు. ఈ కులగనన్న ద్వారా బడుగు బలహీన వర్గాలకు సామాజిక ఆర్థిక విద్య ఉపాధి అవకాశాలకు మెరుగ్గా ఉంటాయని తద్వారా వర్గాలు అభ్యున్నతి సాధిస్తాయని మంత్ర శ్రీధర్ బాబు అన్నారు. కులగలను నిర్వహించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు ప్రభుత్వం నిర్వహించనుందని మంత్ర శ్రీధర్ బాబు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు పదాధికారులు మండల స్థాయి అధ్యక్షులు పదాధికారులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

## బాలాజీ తాపీమేస్త్రీ సంఘం నూతన కార్యవర్గానికి సత్కారం

**– మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీనర్సింహ్మారెడ్డి**



నూతన సంఘం సభ్యులను సత్కరిస్తున్న మాజీ సర్పంచ్ లక్ష్మినర్సింహ్మారెడ్డి

కడ్తాల్, మేజర్‌న్యూస్ (నవంబర్ 02): కడ్తాల్ గ్రామపంచాయతీ పరిధిలో శనివారం బాలాజీ తాపీ మేస్త్రీ నూతన కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలాజీ తాపీమేస్త్రీ సంఘం నూతన అధ్యక్షుడిగా కాలే శ్రీరాములు, ఉపాధ్యక్షుడిగా సిద్దిగారి మహేష్,, సంఘం సీనియర్ సభ్యులుగా బాల్‌రాజ్, పోతగళ్ల కృష్ణలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కడ్తాల్ మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీనర్సింహ్మారెడ్డి సంఘం నూతన కమిటి ని శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తాపీ మేస్త్రీ సంఘం సమస్యలను లక్ష్మినర్సింహ్మారెడ్డి దృష్టికి తెచ్చారు. స్పందించిన మాజీ సర్పంచ్ మాట్లాడుతూ తాపీ మేస్త్రీ సంఘానికి సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని హామీ ఇచ్చారు. నూతన కార్యవర్గం కలిసికట్టుగా పనిచేస్తూ సంఘం అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మంగళపల్లి నర్సింహ్మా, మాజీ వార్డు సభ్యులు గురిగళ్ళ జంగమ్మ రామచంద్రయ్య, తాపీ మేస్త్రీల సంఘం సభ్యులు మంకీ జంగయ్య, రాములు, పారెష్, వీరేష్, నర్సింహ్మా, శేఖర్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ కులగణన
# బీసీలకు సరైన ప్రాతినిధ్యం అందించేందుకు దోహదపడుతుంది

- శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి
- కాంగ్రెస్ పార్టీలోనే బీసీలకు ఎక్కువ ప్రాధాన్యత...
- డీసీసీ అధ్యక్షులు,ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి



మాట్లాడుతున్న పట్నం మహేందర్ రెడ్డి.

వికారాబాద్,మేజర్‌న్యూస్(నవంబర్ 02)ః బీసీ కులగణన రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బలహీన వర్గాలకు సరైన ప్రాతినిధ్యం అందించేందుకు దోహదపడుతుందని తెలంగాణ ప్రభుత్వ శాసన మండలి చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి తెలిపారు.శనివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సత్యభారతి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన జిల్లా స్థాయి బీసీ కుల గణన – సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పార్టీ విస్తృతస్థాయి అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... కాంగ్రెస్ పార్టీ ఉదయపూర్ డిక్లరేషన్ తరువాత దేశంలోనే తొలిసారిగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో సాగుతున్న కులగణన అణగారిన, వెనుకబడ్డ వర్గాల అభివృద్ధికి, రాబోయే రోజుల్లో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో బలహీన వర్గాలకు సరైన ప్రాతినిధ్యం అందించేందుకు దోహదపడుతుందన్నారు.గతంలో ఎన్టీ రామారావు కాలంలో బీసీలు, బలహీన వర్గాలకు సముచితమైన స్థానం అందించి వారి గౌరవాన్ని పెంపొందించారని ఆయన తెలిపారు.

**★ కాంగ్రెస్ పార్టీలోనే బీసీలకు ఎక్కువ ప్రాధాన్యత**
**: డీసీసీ అధ్యక్షులు,ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి**

కాంగ్రెస్ పార్టీలోనే బీసీలకు ఎక్కువ ప్రాధాన్యత లభిస్తుందని డీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి తెలిపారు.ఉదయ్‌పూర్ డిక్లరేషన్‌లో మాట ఇచ్చిన ప్రకారం బీసీలకు కాంగ్రెస్ పార్టీ న్యాయం చేస్తుందని,ఇచ్చిన మాట ప్రకారం బీసీ కమిషన్ ను ఏర్పాటు చేసి ప్రతి జిల్లా లో సమావేశలు ఏర్పాటు చేసి బీసీలా సమస్యలపై చర్చించాలని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారని తెలిపారు. అదేవిధంగా అతిత్వరలో బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, జిల్లా కలెక్టర్ ఆధ్వర్యం లో మరొక సమావేశం నిర్వహించడం జరుగుతుందని,ఆ సమావేశంలో బీసీలలో



మాట్లాడుతున్న టీఆర్ఆర్.

ఉన్న అన్నీ ఉప కులాలు మరియు వారి సమస్యలు లిఖితపూర్వకంగా ఇచ్చే అవకాశాలు ఆ సమావేశంలో ఉంటాయని ఆయన పేర్కొన్నారు.బీసీల కుల గణన చేపట్టిన ఏకైక రాష్ట్రము తెలంగాణ అని ముఖ్య మంత్రికీ బీసీ లపై ఉండే చిత్తశుద్ధి ని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో బీసీల భవిష్యత్తు బంగారుమయం అవుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేష్ రెడ్డి,తాండూర్ మున్సిపల్ చైర్మన్ స్వప్న పరిమల్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్ద సుధాకర్ రెడ్డి,మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు శోభరాణి,సీనియర్ నాయకులు వి.సత్యనారాయణ, కిషన్ నాయక్, మహిపాల్ రెడ్డి,రఘువీర్ రెడ్డి, ధార సింగ్,అనంత్ రెడ్డి, కృష్ణారెడ్డి, లక్ష్మణ్, ఉత్తమ్ చంద్, రవి గౌడ్, హన్మంత్ ముదిరాజ్, పరుశరామ్ రెడ్డి,లాల్ కృష్ణ,ప్రభాకర్ గౌడ్,శ్రీనివాస్ ముదిరాజ్, రాజ్ శేఖర్ రెడ్డి, జాఫర్, ముక్తార్ షరీఫ్, అశోక్, ఆంజనేయులు, సురేందర్ ముదిరాజ్, సతీష్ రెడ్డి, పల్లవి, రహీం, విజయ్ కుమార్, యాదగిరి, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.



టీఆర్ఆర్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీసీ నేతలు.

హోంగార్డ్స్ అధికారులు కూడా పోలీస్ డిపార్ట్మెంట్

# (కుటుంబం)లో భాగమే...



తమ సమస్యలను ఎస్పీకి వివరిస్తున్న హోంగార్డు చాంద్‌పాషా.

**మొదటిపేజీ తరువాయి...** పని చేసినప్పుడే జిల్లా పోలీస్ డిపార్ట్మెంట్ కు మంచి పేరు వస్తుందన్నారు.ఎవరు కూడ జిల్లా పోలీస్ డిపార్ట్మెంట్ కు చెడు పేరు వచ్చే విధంగా ప్రవర్తించవద్దని పేర్కొన్నారు.హోంగార్డ్స్ అధికారులు తెలిపిన సమస్యలు తన (జిల్లా ఎస్పీ) పరిధిలో ఉన్న వాటిని పరిశీలించి వెంటనే పరిష్కరిస్తామని, ఉన్నత అధికారులు, ప్రభుత్వానికి సంబంధించిన విషయాలను కూడ వెంటనే ఉన్నత అధికారుల దృష్టికి మరియి ప్రభత్వం దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని ఆయన తెలిపారుఈ కార్యక్రమంలో హోంగార్డ్స్ అధికారులు తమ సమస్యలకు సమబంధించిన మెమోరాండంను జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డికి అందించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ డేవిడ్, జిల్లా హోంగార్డ్స్ ప్రెసిడెంట్ సుధాకర్,తెలంగాణ రాష్ట్ర హోంగార్డ్స్ ఆర్గనైజేషన్ సెక్రెటరీ చాంద్ పాషా,జిల్లాలోని హోంగార్డ్స్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల డైట్ చార్జీలను పెంచినందుకు విధ్యార్థుల సంభరాలు



మేడిపల్లి మహాత్మ జ్యోతిరావు పూలే(బీసీ) బాలుర గురుకుల పాఠశాలలో కేక్ కట్ చేస్తున్న విద్యార్థులు

మేడిపల్లి మేజర్ న్యూస్ (నవంబర్ 02)ః మేడిపల్లి లోని మహాత్మ జ్యోతి రావు పూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల బాలుర ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విధ్యార్థులు డైట్ చార్జీలు పెంచినందుకు రాష్ట్రప్రభుత్వానికి, కృషి చేసిన అధికారులకు కృతజ్ఞతలను తెలిపారు. అనంతరం విధ్యార్థులు పాఠశాలలో కేక్ కట్ చేసి సంతోషాల్ని వ్యక్తం చేశారు. అనంతరం ఉపాధ్యాయు లు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర గురుకుల విధ్యాలయాల్లో విధ్యను అభ్యసిస్తున్న పేద, మధ్యతరగతి విద్యార్థులకు మంచి భోజన వసతి. సౌకర్యాలను కల్పించాలనే సదుద్దేశంతో తెలంగాణ రాష్ట్రప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చాలా గొప్పదన్నారు. నిరుపేద. ప్రతిభ గల విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందిస్తే వారు భవిశ్యత్తులో చదువుల్లో మంచిగా రాణించి ఉన్నత లక్ష్యాలను చేరుతారని అన్నారు. పేద విద్యార్థుల బంగారు భవిశ్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం డైట్ చార్జీలను పెంచినందుకు ఆనందం వ్యక్తం చేశారు.

# తాండూరుకు నిధుల వరద....

- తాండూరు అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న బిఎంఆర్
- ఇచ్చిన మాట ప్రకారం రోడ్డు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే బిఎంఆర్
- మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, తాండూర్ మండల పార్టీ అధ్యక్షులు జన్నె నాగప్ప



తాండూర్ రూరల్,మేజర్‌న్యూస్(నవంబర్ 02):ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ప్రజల ఇబ్బందులను తెలుసుకొని ప్రతిరోజు తాండూరు మండలంతో పాటు కర్ణాటక రాష్ట్రం నుండి తాండూరు పట్టణంలో నిత్యం తమ పనుల నిమిత్తమై ప్రజలు వస్తూ ఉంటారు.వారికి ప్రతిరోజు రోడ్డు గుంతలమయం కావడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్న విషయం తెలుసుకున్న తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి దసరా, దీపావళి అయిన వెంబడి పనులను ప్రారంభిస్తామని మాట ఇచ్చిన ప్రకారమే శనివారం తాండూరు పట్టణం నుండి 700 మీటర్ల వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి ప్రారంభించినట్లు తాండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, తాండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జన్నె నాగప్పలు పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో రేవంత్ రెడ్డి సహకారంతో ఎమ్మెల్యే చొరవతో తాండూర్ రోడ్డులకు మహర్దశ వచ్చిందని, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ఇటు సంక్షేమం అటు అభివృద్ధి జోడెద్దుల వాలే తాండూరు ప్రగతికి శ్రీకారం చుడుతున్నారని వారు పేర్కొన్నారు.కరణ్ కోట నుండి బషీరాబాద్ మార్గంలో 12 కిలోమీటర్ల కు నిర్మాణానికి 30 కోట్ల మంజూరు, తాండూరు నుండి చించోలి రోడ్డు మార్గంలో భాగంగా నాలు గు కిలోమీటర్ల డబుల్ లైన్ ఫోర్ లైన్ విస్తరణ మరియు మైనర్ బ్రిడ్జి పనుల నిర్మాణానికి 35 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు.(సి ఆర్ ఆర్ ) గ్రామీణ రోడ్ల నిర్మాణానికి ఐదు కోట్ల మంజూరు,బొంకూరు నుండి రుక్మాపూర్ వరకు1 కోటి 56 లక్షల నిధులు,బందమీదిపల్లి నుండి రొంపల్లి వీటి నిర్మాణానికి ఒక కోటి 77 లక్షల నిధులు మంజూరు చేయడం జరిగింది అన్నారు.తాండూరు నుండి వికారాబాద్ కు రోడ్డు నిర్మాణానికి 101 కోట్ల నిధుల మంజూరు టెండర్ కొనసాగుతుందని పేర్కొన్నారు.తాండూరు అభివృద్ధి అంటే మనోహర్ రెడ్డి మనోహర్ రెడ్డి అంటే తాండూరు అభివృద్ధి అనే నిజంగా రెండు సంవత్సరాలలో తాండూరు రూపురేఖలే మారుస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ జర్మప్ప, ఉదయ భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రాజ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు రామచంద్రారెడ్డి,రాస్నం మల్ రెడ్డి, శ్రీనివాస్,కొంపల్లి ప్రవీణ్ కుమార్, శ్రీకాంత్,జగదీష్, మిట్టబాస్పల్లి, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# జిల్లాలో 126 వరి కోనుగోలు కేంద్రాలు ఏర్పాటు

- రైతులు కోనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ వెల్లడి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (నవంబర్ 02)ఃజిల్లా వ్యాప్తంగా 2024–25 సీజన్ కు వరిని కొనుగోలు చేసేందుకు వీలుగా 126 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ తెలిపారు. ఖరీఫ్ సీజన్ కు సంబంధించి 105,000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కోనుగోలు చేసేందుకు సంకల్పించడం జరిగిందని ఆయన తెలిపారు. రైతులు పండించిన ధాన్యం గ్రేడ్- ఏ రకానికి 2320 రూపాయలు, సాధారణ రకానికి 2300 రూపాయలు అదే విధంగా సన్న రకం ధాన్యానికి అదనంగా 500 రూపాయలు చెల్లించుటకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు. 126 వరి కొనుగోలు కేంద్రాలకు గాను 34 ఐకెపి, 61 పిఎసిఎస్, 31 డీసీఎంఎస్ ఏజెన్సీల ద్వారా 108 కేంద్రాల్లో దొడ్డు రకం వరి ధాన్యం, 18 కేంద్రాల్లో సన్న రకం వరి కొనుగోలు చేసేందుకు నిర్ణయించడం జరిగిందని ఆయన తెలిపారు. రైతులు ఎండబెట్టిన, చెత్త, తేమ లేకుండా ధాన్యము కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని ఆయన సూచించారు. రైతులందరూ ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు.

# నిబంధనలు పాటించని వెంచర్ నిర్వాహకులకు నోటీసుల జారీ

- కొల్కుకులపల్లి శివారులో **2023**లో ఎల్.పి.నంబర్ పొంది ఏకంగా వెంచర్ ఏర్పాటు, ఆపై ప్లాట్ల విక్రయాలు
- పంచాయతి కార్యదర్శి, ఎంపిఓ బ్రతిమిలాడడంతో జి.పికి కేవలం లేఅవుట్ ఫీజు మాత్రమే చెల్లింపు
- డిటిసిపి నిబంధనల మేరకు **15**శాతం భూమి మోర్టిగేజ్, **10**శాతం భూమి రిజిస్ట్రేషన్ చేయని వెంచర్ నిర్వాహకులు
- వెంచర్ నిర్వాహకులను బ్రతిమిలాడి, బ్రతిమిలాడి విసుగెత్తిన కార్యదర్శి ఎట్టకేలకు నోటీసు జారీ చేసిన వైనం



కొల్కుకులపల్లి శివారులో ఎల్.పి. నంబర్‌తోనే ఏర్పాటుచేసిన వెంచర్

మాడ్గుల, మేజర్‌న్యూస్(నవంబర్ 02): మాడ్గుల మండలం కొల్కుకులపల్లి గ్రామ పంచాయతి శివారులో 42, 43, 44 సర్వే నెంబర్లలో హైద్రాబాద్ - నాగార్జున సాగర్‌హైవె ప్రక్కన 9ఎకరాల 83 సెంట్ల భూమిలో వెంచర్ ఏర్పాటుకు బొమ్మన తులసిదాస్‌రెడ్డి అండ్ ఇతరులు ఇ-పంచాయతి ద్వారా దరకాస్తు చేసుకోగా వారికి 2023 మే 6న రంగారెడ్డి జిల్లా డిటిసిపి ల్.పి నంబర్ కేటాయించబడింది. ఎల్.పి. నంబర్ పొంది యేడాది పూర్తయినప్పటికి సదరు వెంచర్ నిర్వాహకులు మాత్రం డిటిసిపి నిబంధనల ప్రకారం గ్రామపంచాయతికి చెల్లించాల్సిన వెంచర్ చేస్తున్న భూమిలో 10శాతం ఖాళీ స్థలం గ్రామపంచాయతికి రిజిస్ట్రేషన్ చేయకుండానే, 15.08% భూమిని జి.పికి మోర్టిగేజ్ చేయకుండానే కనీసం గ్రామపంచాయతికి చెల్లించాల్సిన లేఅవుట్ ఫీజును చెల్లించకుండానే యదేచ్ఛగా వెంచర్ ఏర్పాటుచేశారు. ఇప్పటికే ప్లాట్ల కొనుగోలుదారులను ఆకర్షించేందుకు గతకొన్ని నెలలుగా జాతీయ రహదారిని ఆనుకొని రంగు రంగుల జెండాలు కట్టి, కలర్ ఫుల్ బ్రోచర్లను ముద్రించి ప్లాట్ల విక్రయాలు జరుపుతున్నప్పటికి కొల్కుకులపల్లి పంచాయతి కార్యదర్శి గాని, మాడ్గుల మండల పంచాయతి అధికారి గాని వెంచర్ నర్వాహకులపై ఎలాంటి చర్యలు చేపట్టకుండ ప్రేక్షకపాత్ర వహిస్తున్నట్లు మండల ప్రజలు బాహాటంగానే విమర్శలు గుప్పిచ్చారు. ఇదే విషయమై గత ఆగస్టు నెలలో సూర్యతో పాటు వివిధ దినపత్రికలు తమ కధకాలతో జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్ళడంతో సదరు వెంచర్ నిర్వాహకులు ఆగస్టు 27న 5లక్షల 95వేల 10 రూపాయల లేఅవుట్ రుసుమును చెల్లించారు. కాగా గ్రామ పంచాయతికి రిజిస్ట్రేషన్ చేయాల్సిన 10శాతం ఖాళీ స్థలంతో పాటు మోర్టిగేట్ చేయాల్సిన 15.08 శాతం భూమిని ఇప్పటివరకు చేయలేదు. దీంతో శనివారం కొల్కుకులపల్లి గ్రామపంచాయతి కార్యదర్శి నవీన్ సదరు వెంచర్ నిర్వాహకులకు నోటీసు జారీ చేస్తూ ఈరోజు నుండి 7 రోజులలో గ్రామపంచా యతికి 10శాతం ఖాళీ స్థలంను రిజిస్ట్రేషన్ చేయడమే కాకుండ 15.08 స్థలాన్ని గ్రామపంచాయతికి మోర్టిగేట్ చేయాలని, లేని పక్షంలో తెలంగాణ పంచాయతిరాజ్ చట్టం 2018 సెక్షన్ 114 సబ్ సెక్షన్ (1), (7)లో చూపిన విధంగా లేఅవుట్‌లో ఏర్పాటుచేసిన ప్లట్ల రాళ్ళను తొలగించి తగిన చర్యలు తీసుకో బడతాయని నోటీసులో పేర్కొంటూ సిబ్బందితో కలిసి సదరు వెంచర్ కార్యాలయం వద్ద అతికింపజేశారు. ఇదిలా వుండగా 2023లో డిటిసిపి ఎల్.పి నంబర్ పొంది యేడాది పూర్తయినా ప్రభుత్వానికి ఎలాంటి రుసుము చెల్లించ కుండ ప్లాట్లు ఏర్పాటుచేసి ఏకంగా విక్రయాలు జరుపుతున్న సదరు వెంచర్ నిర్వాహకులపై స్థానిక గ్రామ కార్యదర్శి గాని, మండలపంచాయతి అధికారి గాని ఎందుకు చర్యలు తీసుకోలేదన్నది అనేక అనుమానాలకు తావిస్తున్నది. మొదట్లోనే సదరు వెంచర్ నిర్వాహకుల నుండి సంబంధిత మండల అధికారులు , పంచాయతి కార్యదర్శికి భారీగానే ముడుపులు ముట్టివుండవచ్చని, అందువల్లనే వారు ఇంతకాలం సదరు అక్రమ వెంచర్‌ను తొలగించకుండ చూసిచూడనట్లుగా వ్యవహరించినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఏది ఏమైనా స్థానిక అధికారుల లోపాయికారితనం మూలంగా ప్రభుత్వ నిబంధనలు పాటించని వెంచర్ నిర్వాహకులపై కఠిన చర్యలు చేపట్టేలా జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతి అధికారి ప్రత్యేక చొరవచూపి మండలంలో అక్రమ వెంచర్లతో సామాన్య ప్రజలు మోసపోకుండ కట్టడి చేయాలని మాడ్గుల మండల ప్రజలు కోరుతున్నారు.



వెంచర్ నిర్వాహకుల కార్యాలయం వద్ద నోటీసుతో పంచాయతి కార్యదర్శి నవీన్

# ఘనంగా సదర్ సమ్మేళనం



బాలాపూర్, మేజర్‌న్యూస్ ( నవంబర్ 02): దీపావళి పండగను పురస్కరించుకుని సదర్ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. మీర్‌పేట్ మున్సిపల్ కార్పోరేషన్‌లోని జిల్లెలగూడ దాసరి నారాయణరావు కాలనీ, లక్ష్మీనర్సింహ కాలనీ, హిల్స్ కాలనీ, మిథిలా నగర్ కాలనీ, వివేకానంద చౌరస్తాలో జిల్లెలగూడ శ్రీకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో సదర్ కార్యాక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా అఖిలభారత యాదవ మహసభ జిల్లా ఉపాధ్యక్షడు భరత్ యాదవ కార్పోరేటర్లు సిద్దాల బీరప్ప,దోమలపల్లి ధనలక్ష్మీ, రాజ్‌కుమార్‌లు ముఖయ అతిథులుగా పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... యాదవుల చరిత్ర వారి స్వచ్ఛత గురించి కొనియాడారు. కార్యక్రమంలో శ్రీమత్స్య వెంకటే శ్వర స్వామి దేవాలయం మాజీ డైరెక్టర్ దేవమోని శ్రీనివాస్ యాదవ్, కర్మాన్ ఘాట్ హనుమాన్ టెంపుల్ డెరెక్టర్ మేకల యాదగిరి, స్థానిక నాయకులు భీమరాజు,పసునూరి భిక్షపతి చారీ, దయానంద్ ముదిరాజ్,రామకృష్ణ, వెంకటేష్, లక్ష్మణ్, గోపాల్ యాదవ్, వేణు, సుధాకర్, కృష్ణ, గోపి, నర్సింహ, శ్రీశైలం, సంతోష్ యాదవ్, అచ్చన జంగయ్య, రమేష్, కాశీరామ్, మౌనిక శ్రీరామ్, జగన్, గోపినాథ్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 6న తుక్కుగూడలో మాదిగల ధర్మయుద్ధ మహసభ

బాలాపూర్, మేజర్‌న్యూస్ ( నవంబర్ 02): ఈ నెల 6న తుక్కుగూడలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాదిగల ధర్మ యుద్ధ నిర్వహించడం జరుగుతు ందని ఎమ్మార్పిఎస్ రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి బొర్ర రవి మాదిగ తెలిపారు. శనివారం జిల్లాలోని 59 ఉప సంఘాల నాయకులతో సమావేశంలో నిర్వహించారు. తుక్కుగూడలోని శ్రీకళాశ్రీ గార్డెన్‌లో ఉదయం 10 గంటలకు ఎంఆర్‌పీఎస్ అనుబంధ సంఘాలు, నాయకులు, భారీ సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు.



# దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడి, ప్రమాణ స్వీకారం చేస్తున్న నూతన పాలక మండలి సభ్యులు

తలకొండపల్లి,మేజర్‌న్యూస్ (నవంబర్ 02) : దేవాలయాల అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రెవంత్‌రెడ్డి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజల సంక్షేమానికి అనేక సంక్షేమ పథకాలు అమలుచేసి అభివృద్ధి దిశగా ముందుకుసాగుతున్నారని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. మండల పరిదిలోని రాంపూర్ గ్రామంలో కొలువైన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ నూతన పాలక మండలి ప్రమాణస్వీకారం కార్యక్రమం శనివారం దేవాలయ ప్రాంగణంలో నిర్వహించారు. దేవాలయ నూతన పాలక మండలి కార్యక్రమానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, పొల్యూషన్ బోర్డ్ సభ్యులు, రాష్ట్ర అధికార ప్రతినిధి ఠాగూర్ బాలాజీ సింగ్‌లు హాజరయ్యారు. స్వామివారిని దర్శించుకుని స్వామివారికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నూతన కమిటీ చైర్మన్ పవణ్ కుమార్ రెడ్డి, కమిటీ సభ్యులను శాలువాలతో సన్మానించి, ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని, ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారంగా ప్రభుత్వంద్వార ప్రత్యేక నిధులు మంజూరుఅయ్యేలా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఈవో స్నేహలత, పాలక మండలి సభ్యులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ, తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోకూరి ప్రభాకర్ రెడ్డి, టిపిసిసి సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ లక్ష్మీదేవి రఘురాములు, శతాబ్ది టౌన్షిప్ అధినేత కాసు శ్రీనివాస్ రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ శ్యాంసుందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు వెంకటయ్య, శ్రీనివాసమూర్తి, శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు శ్రీనివాసచారి, కాకి కృష్ణ, హరిమేహన్‌రెడ్డి, కృష్ణారెడ్డి, కృష్ణ, నర్సింలు గౌడ్, రెణురెడ్డి, రమేష్‌యాదవ్, నర్సింహ్మ, రవీందర్‌యాదవ్, అరీఫ్, అజీమ్, సుధాకర్, అజీజ్, పాండు, శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి, తిరుపత్‌రెడ్డి, మండల కాంగ్రేస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గోన్నారు.



# టిటిడి మెంబర్ నర్సిరెడ్డినీ సన్మానించిన టిడిపి నేతలు



ఆమనగల్లు, మేజర్‌న్యూస్(నవంబర్ 02): తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యుడుగా నియమితులైన టిడిపి సీనియర్ నేత నన్నూరి నర్సిరెడ్డిని శనివారం ఆమనగల్లు మండల టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్ లోని ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ లో టిడిపి రాష్ట్ర లీగల్ సెల్ ప్రధానకార్యదర్శి, కల్వకుర్తి నియోజకవర్గ కో-ఆర్డినేటర్ అండేకార్ యాదిలాల్ ఆధ్వర్యంలో నర్సిరెడ్డిని కలిసి పూలమాలలు, శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపినట్లు చెప్పారు. దశాబ్దల కాలంగా పార్టీకి అందించిన సేవలకు గాను నర్సిరెడ్డికి తగిన గుర్తింపు లభించినట్లు ఈ సందర్భంగా టిడిపి నాయకులు పేర్కొన్నారు. టీటీడీ బోర్డు సభ్యుడిగా అవకాశం రావడం ఆనందంగా ఉందని ఈ సందర్భంగా నర్సిరెడ్డి పేర్కొన్నట్లు యాదిలాల్ తెలిపారు. టిటిడి బోర్డు చరిత్రలో మునుపెన్నడు లేనివిధంగా తెలంగాణ నుంచి ఐదు మందికి అవకాశం కల్పించినఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి , తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుకు యాదిలాల్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర వాణిజ్య సెల్ కార్యదర్శి కండే సత్యనారాయణ, టిడిపి నాగర్‌కర్నూల్ పార్లమెంటు కోశాధికారి అర్థం నర్సింహ్మ, టిడిపి సీనియర్ నాయకులు ఎన్ టి. పంచాక్షరి, గాజుల పద్మనాభం తదితరులు ఉన్నారు.

# ఘనంగా ఆంజనేయ స్వామి పల్లకి సేవ

## గోవుల సంరక్షణకు రూ.15 వేలు విరాళం

ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (నవంబరు02) : షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని సోలీపూర్ గ్రామంలో గల చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో శనివారం భక్తులు పల్లకి సేవను వైభవంగా నిర్వహించారు. భక్తులు, భజన బృందం ఆధ్వర్యంలో భజనలు చేస్తూ ఊరేగింపు నిర్వహించారు. ఆలయ అర్చకులు పూజలు నిర్వహించి భక్తులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో దేవాలయ ఆవరణలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మోతీఘనాపూర్ గ్రామంలో గల నవదుర్గ కంపెనీ మేనేజర్ బొలారాం గోవులకు దాణా నిమిత్తం 15 వేల రూపాయలను విరాళంగా



అందజేశారు. ఈ కార్యక్రమంలో పులిమామిడి శ్రీశైలం గౌడ్, వసంత రావు, అన్నారం, రఘు గౌడ్, గడ్డమీది రమేష్, చెట్ల వెంకటేష్, రఘునందన్ రెడ్డి, శ్రీనివాస్, కిషన్ నాయక్, రాఘవేందర్, నారాయణ, వీర్లపల్లి కృష్ణయ్య, లక్ష్మీకాంత్ రెడ్డి, శంకరయ్య యాదవ్, బచ్చన్న, కొత్త సత్తయ్య, సుధాకర్ రెడ్డి, రవీందర్, సింగపాక లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బోడుప్పల్ ఘనంగా సదర్ సమ్మేళన వేడుకలు

- భారీ ఎత్తున హాజరైన యాదవులు
- ఆకట్టుకున్న దున్నపోతుల విన్యాసాలు
- ప్రత్యేక ప్రదర్శన కనబర్చిన గుర్రాల వెంకటేష్ యాదవ్



వేడుకల్లో చిందులేస్తున్న యాదవ సోధరులు



సదర్ వేడుకల్లో పాల్గొన్న యాదవ సోధరులు, ముఖ్య నేతలు

మేడిపల్లి మేజర్ న్యూస్ (నవంబర్ 02)ః బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోసదర్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ మేరకు దీపావళి పండుగ సందర్భంగా బోడుప్పల్ యాదవ సంఘం ఆధ్వర్యంలో సదర్ వేడుకలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్న విషయం విధితమే. యాదవులు తమ పాడిపశువులకు, దున్నపోతులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బోడుప్పల్ యాదవ సంఘం ఆధ్వర్యంలో మల్లన్న ఆలయం ఎదురుగా ఏర్పాటు చేసిన సదర్ వేడుకల్లో భాగంగా యాదవ సోదరులు దున్నపోతులను ముస్తాబు చేసి వేదిక వద్దకు చేరుకొని మల్లన్న ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆట పాటలతో దున్నపోతుల విన్యాస ప్రదర్శన కొనసాగించారు. ఈ కార్యక్రమం లో యాదవ సంఘం అధ్యక్షుడు తోటకూర రవి యాదవ్, కార్యదర్శి జెనిగే వెంకటేష్ యాదవ్, ముఖ్య సలహాదారులు గుర్రాల వెంకటేష్ యాదవ్, నర్సింగరావు, జెనిగే బంగారు యాదవ్, తోటకూర చందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# భీమా పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### ఎస్బిఐ కుల్కచర్ల మండల శాఖ మేనేజర్ డి.వినోద్ కుమార్, ఎస్బిఐ వినియోగదారుల సేవా కేంద్రం నిర్వాహకురాలు రాములమ్మ రాములు




బాధిత కుటుంబానికి భీమా చెక్కు అందిస్తున్న మేనేజర్ వినోద్ కుమార్.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (నవంబర్ 02)ఃకేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న బీమా పథకాలు ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకాలను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కుల్కచర్ల శాఖ మేనేజర్ డి.వినోద్ కుమార్, ఎస్బిఐ వినియోగదారుల సేవా కేంద్రం నిర్వాహకురాలు రాములమ్మ రాములు తెలిపారు. శనివారం కుల్కచర్ల మండల కేంద్రంలోని పల్లె సమగ్ర సేవా కేంద్రంలో మండల కేంద్రానికి చెందిన తలారి చెన్నమ్మ గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతు మరణించడంతో నామిని ఐనా మృతురాలి భర్త తలారి అంజిలయ్యకు 2లక్షల రూపాయల బీమా చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బ్యాంకు ఖాతాలు ఉన్న వారంతా ఈ బీమా పథకాలకు అర్హులే అని ప్రజలంతా తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని అన్నారు. పిఎం జీవన్ జ్యోతి యోజన పథకం కింద 18 నుండి 50 సంవత్సరాల వయసు గలిగినవారు సం.నకు 436 రూపాయలను చెల్లిస్తే 2 లక్షల రూపాయలు ఇన్సురెన్సు వస్తుందని తెలిపారు. అదే విధంగా పీఎం సురక్షా బీమా యోజన క్రింద 18 నుండి 70 సంవత్సరాల వయసు వారు 20 రూపాయలు చెల్లిస్తే ప్రమాద బీమా కింద 2 లక్షలు వరకు చెల్లిస్తారని, ప్రమాదంలో అంగవైకల్యం కలిగిన వారికీ కూడా వర్తిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సాలె దాస్, చంద్రకాంత్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కుపై అవగాహన కలిగి ఉండాలి

### తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్




విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్

కొడంగల్, మేజర్ న్యూస్ (నవంబరు 2):

ఓటు హక్కుపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని కొడంగల్ తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్ అన్నారు. శనివారం మున్సిపల్ పరిధిలోని పాత కొడంగల్ ట్రైబెల్ వెల్ఫేర్ పాఠశాల, కళాశాల, కొడంగల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. నేటి పౌరులే రేపటి నవ సమాజ నిర్మాణానికి, అభివృ ద్ధికి మార్గదర్శకులని, ప్రతీ ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.ప్రజా స్వామ్యంలో ఓటు హక్కు కీలకమని, నేతల తలరాతలు మార్చేది, ప్రజలకు నచ్చిన వ్యక్తికి పట్టం కట్టేది ఓటే అన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత యువతరంపై ఉందన్నారు. ఓటు హక్కుపై కుటుంబ సభ్యులకు కూడా అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని తెలిపారు. ఈ నెల 9, 10 తేదిల్లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో ఓటు హక్కు నమోదు, మార్పులు, చేర్పులకు అవకాశం ఉందన్నారు. ఓటర్లుగా నమోదు చేసుకోని వారందరూ 2024 నవంబరు 28లోపు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఓటరు నమోదుకు ఫారం-6, అభ్యంతరాలకు ఫారం-7, సవరణకు ఫారం-8తో దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ డీటీ అనితా, కళాశాలల ప్రిన్సిపాల్‌లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

### కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో

# 4వ సామూహిక దీపోత్సవం

### ముఖ్య అతిథిగా హాజరుకానున్న మంత్రి కొండా సురేఖ



కీసరగుట్ట శ్రీభవాని రామలింగేశ్వర స్వామివారి దేవస్థానం.

కీసర, మేజర్‌న్యూస్ఃకార్తీక మాసం పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ శివాలయాల్లో నిర్వహించనున్న సామూహిక దీపోత్సవం కార్యక్రమం కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో 4వ తేదీ సోమవారం సాయంత్రం 6 గంటలకు నిర్వహించబడునని ఆలయ ఈవో సుధాకర్ రెడ్డి, చైర్మన్ నాగలింగం శర్మ మీడియాకు ఓ ప్రకటనలో తెలియజేశారు. దీపోత్సవం వేడుకకు ముఖ్య అతిధిగా రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ హాజరవుతున్నట్లు తెలిపారు. సామూహిక దీపోత్సవంలో దాదాపు 200 మంది మహిళలకు మంత్రి పసుపు, బొట్టు, కుంకుమ, జాకెట్టు, గాజులు, ప్రసాదం వంటి కిట్టులను అందించనున్నారు.అనంతరం, రంగంపేట పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి అనుగ్రహ ప్రవచనమును కార్తీక వైభవం గురించి తెలియజేస్తారు. శివానందలహరి గీతాలాపన జరుగుతుందని పేర్కొన్నారు. ఆదివారం, సోమవారం రోజున శ్రీ వినాయక నాట్యమండలి సురభి వారు భూకైలాస్, మాయాబజార్ నాటకాలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమం భక్తులందరికీ, నాట్య ప్రియులకు అద్భుత అనుభవాన్ని అందించేందుకు సిద్ధంగా ఉందని ఈవో సుధాకర్ రెడ్డి, చైర్మన్ తాటకం నాగ లింగం శర్మ తెలిపారు.

# నాన్యతకి నమ్మకానికి పెట్టింది పేరు సిఎంఆర్

- చెన్నై షాపింగ్ మాల్ దసరా దీపావళి లక్కీ డ్రా
- లక్కీ డ్రా ద్వారా విజేతలను ప్రకటించిన కార్పొరేటర్ దొంతిరి హరి శంకర్ రెడ్డి



సిఎంఆర్ లక్కీ విజేతలను ప్రకటించిన కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి

మేడిపల్లి మేజర్ న్యూస్ (నవంబర్ 02)ః వినియోగదారులకి నాన్యత, మన్నిక, నమ్మకం సి ఎం ఆర్ పెట్టింది పేరని పీర్జాదిగూడ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు శనివారం ఉప్పల్ సి యం ఆర్ షాపింగ్ మాల్ దసరా,దీపావళి పండుగలసందర్భంగా ఏర్పాటు చేసిన లక్కీ డ్రా లో పీర్జాదిగుడా 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి పాల్గోని డ్రా బాక్స్ నుండి కుపన్స్ తీసి విజేతలను ప్రకటించారు. అనంతరం ఎంపికైన విజేతలకు ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో షాపింగ్ మాల్ మేనేజర్లు గౌతమ్,భాస్కర్ నిర్వాహకులు భానుప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

### పార్టీ అభ్యున్నతికి కృషి చేసిన

# ప్రతి ఒక్కరికి సరైన గుర్తింపు

- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు
- టెలికాం అడ్వైజరీ కమిటీ మెంబర్‌గా ఘణపురం వెంకటయ్య గౌడ్



వెంకటయ్య గౌడ్‌ను సన్మానిస్తున్న బిజెపి నాయకులు.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (నవంబర్ 02)ఃపార్టీ అభ్యున్నతికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి బిజెపిలో సరైన గుర్తింపు లభిస్తుందని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు అన్నారు. కుల్కచర్ల మండలం పరిధిలోని ఘణపూర్ గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు వెంకటయ్య గౌడ్ కేంద్ర టెలికం అడ్వైజరి కమిటీ మెంబర్ గా నియమితులైన సందర్భంగా శనివారం మండల ప్రాంతీయ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఘణపురం వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ... కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికి సరైన గుర్తింపు బీజేపీ లోనే దక్కుతుందని అన్నారు. నాపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కాటన్ పల్లి అంజిలయ్య, మాజీ సర్పంచ్ డాక్టర్ జానకి రామ్ చౌహన్, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ ముదిరాజ్, మాజీ వైస్ ఎంపీపీ సంగెం లక్ష్మయ్య, గుండుమల్ల రాజేశ్వర్, కిసాన్ మోర్చా జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ ఏదుల సంతోష్ గౌడ్, మాజీ ఉపా సర్పంచ్ గుంటి సాయన్న, వేపురి యాదయ్య, బిజెపి యువ నాయకులు అల్లం చింటూ, పర్సాపురం శివ కళ్యాణ్, ఏదుల శివ కుమార్, కమ్మరి జస్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి



బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (నవంబరు 2): అనుమానాస్పద స్థితిలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన బొంరాస్‌పేట్ మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై అబ్దుల్‌రవూఫ్ తెలిపిన వివరాల మేరకు బొంరాస్‌పేట్ మండలంలోని తుంకిమెట్ల గ్రామ శివారులో గల పెట్రోల్ బంక్ సమీపంలో హైవే రోడ్డు పక్కన ఓ వ్యక్తి మృత దేహం కనిపించిందనే సమాచారంతో సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. అనుమానాస్పదంగా మృతి చెందిన వ్యక్తి వయసు (40) ఉంటుందని, తలపై తీవ్ర రక్తగాయాలు ఉన్నాయని గుర్తించారు. ఈ సంఘటనపై అనుమానస్పద కేసుగా నమోదు చేసి మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పరిగి ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు.

# ఘనంగా రవిరాలలో సదర్ సమ్మేళనం

● పాల్గొన్న ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి, బీజేపీ నాయకులు నర్సింహ్మారెడ్డి, శ్రీరాములు యాదవ్, వీరేందర్‌గౌడ్, జంగయ్య యాదవ్



సదర్ సమ్మేలనంలో పాల్గొన్న ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి

మహేశ్వరం, మేజర్ న్యూస్ (నవంబర్ 2): జైయాదవ్, జై మాధవ్ వివాదాలతో గ్రామం మార్మోగింది. శుక్రవారం రాత్రి తుక్కుగూడ మున్సిపాలిటీ రవిరాల యాదవ సంఘం ఆధ్వ ర్యంలో యాద వులు దీపావళి పర్వదినం రోజున సదర్ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు.. అందులో భాగంగా యాదవ సంఘం నాయకుల నేతృత్వంలో సదర్ సమ్మేళనం కోసం కూడలి వేదికగా మారింది. భారీగా ఏర్పాటు చేసిన వేదికపై నుంచి యాదవ సంఘం ప్రతినిధులు దున్నలను సుందరంగా అలంకరించి నృత్యాలు, బ్యాండ్ మేళాలతో వేదిక వద్దకు తీసుకుని రాగా వారిని వేదికపై నుంచి నాయకులు ఆహ్వానించి వారికి బహు మతులను, షీల్డ్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఆర్కెస్ట్రా ద్వారా పాటల తో యాదవుల నృత్యాలతో ఆ ప్రాంతం మార్మోగింది. దున్నపోతులను నృత్య విన్యాసాలతో సభా ప్రాంగణానికి తరలివచ్చి సదర్ సంబరాన్ని మరింత రక్తి కట్టించారు. యాదవులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. సదర్ సమ్మేళనం నగర శివారు ప్రాంతాలతో పాటుగా నగరంలో ఎంతో వైభవంగా జరుపుకుంటా రని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యాదవుల ంతా ఐకమత్యంతో అన్ని రంగాల్లో ముందుండాలని అన్నారు. యాదవుల సదర్ సమ్మేళనం దీపావళి పండుగకే శోభ తెచ్చింది. న్నారు. యాదవుల అభ్యున్నతి కోసం తాము ఎళ్లవే లలా సహకారం అందిస్తామన్నారు. యాదవుల ఐక్యతను చాటుతూ సదర్ సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్ర మంలో యాదవ సంఘం నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సదర్ కార్యక్రమ ంలో ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి, రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు బొక్క నర్సింహ్మారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇంచార్జి అందెల శ్రీరాములు యాదవ్, బీజేపీ రాష్ట్ర నాయకులు తూళ్ల వీరేందర్ గౌడ్, కడారి జంగయ్య యాద వ్, తుక్కుగూడ చైర్మన్ బరిగెల హేమలతరాజుగౌడ్, మాజీ చైర్మన్ కాంటేకార్ మధుమోహన్, కౌన్సిలర్లు బోద యాదగిరిరెడ్డి, ఎరుకల శివకుమార్, యాదవ సోదరులు లక్ష్మయ్యయాదవ్, శ్రీశైలం, యాదవ్, శ్రీనివాస్ యాదవ్ ,శ్రీకాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు నాణ్యమైన భోజనం

● స్కూల్ కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు ● అక్షయపాత్ర భోజనం నిలిపివేసి స్వంత నిధులతో మధ్యాహ్న భోజనం అమలు



విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్న నాయకులు

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 2) :విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు దేవునిఎర్రవల్లి గ్రామంలో స్కూల్ అభివృద్ధి కమిటీ ముందుకు రావడం అభినందనీయమని తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యులు చింపుల సత్యనారాయణరెడ్డి అన్నారు. చేవెళ్ల మండల పరిధిలోని దేవునిఎర్రవల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అక్షయ పాత్ర మధ్యాహ్న భోజనం నిలిపివేయించి పాఠశాల స్కూల్ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ప్రతిరోజు మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చారు. శనివారం తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యులు చింపుల సత్యనారాయణరెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... అక్షయపాత్ర భోజనం వల్ల విద్యార్థులకు పోషకాలు లభించడం లేదని, ఎక్కడో దూరప్రాంతాల్లో ఉదయం వండుకుని పాఠశాలలకు సరఫరా చేస్తున్నారని తెలిపారు. అక్షయపాత్ర భోజనం రుచికరంగా లేకపోవడం వలన విద్యార్థులెవరు ఇష్టంగా తినడం లేదన్నారు. విద్యార్థులు అనారోగ్యాలకు గురికావద్దని స్కూల్ అభివృద్ధి కమిటీ సభ్యులు నాణ్యమైన ఆహారం ఉచితంగా మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే బాగా చదువుతారన్నారు. ఈకార్యక్రమంలో స్కూల్ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు సామ రంగారెడ్డి,ఉపాధ్యక్షులు కరికె శ్రీనివాస్, గ్రామస్థులు బేగరి అరుణ్‌కుమార్, సామ విఠల్‌రెడ్డి, చింపుల మల్‌రెడ్డి, కరికె మాణిక్యం, మాజీ సర్పంచ్ శ్యామలయ్య, జంగయ్యగౌడ్, సామ రాజిరెడ్డి, ఎదిరె రమేష్, బుచ్చయ్యగౌడ్, ఈశ్వర్, శ్రీనివాస్, రవీందర్, శ్రీపాల్, రాజు, ప్రధానోపాధ్యాయులు రాములు, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

# సదర్ సమ్మేళనం పోస్టర్ విడుదల



పోస్టర్‌ను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (నవంబరు02) : షాద్‌నగర్ పట్టణంలో ఈనెల 10న నిర్వహించే సదర్ సమ్మేళనానికి సంబంధించిన పోస్టర్‌ను స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ విడుదల చేశారు. శనివారం శనివారం షాద్‌నగర్ పట్టణ సదర్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు నడికూడ యాదవ్ ఆధ్వర్యంలో యాదవ సంఘం నాయకులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను కలిసి సదర్ వేడుకకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా షాద్‌నగర్ పట్టణంలో నిర్వహించే సదర్ వేడుకలను ప్రతి ఒక్కరు ఘనంగా జరుపుకోవాలని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా నాయకులంతా ఏకమై నిర్వహించే ఈ వేడుక ఎంతో సంతోషాన్నిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వై. యాదయ్య యాదవ్, గున్న భీమయ్య యాదవ్, షాబాద్ మల్లేష్ యాదవ్, దంగు శ్రీనివాస్ యాదవ్, నడికూడ రఘునాథ్ యాదవ్, అంజయ్య యాదవ్, జంగ నర్సింలు యాదవ్, తుమ్మల నర్సింలు యాదవ్, ఆలుగడ్డ ప్రవీణ్ యాదవ్, వై. గిరి యాదవ్, నక్క బాల్‌రాజ్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, దొంద్ర ప్రవీణ్ యాదవ్, బాలమోని మల్లేష్ యాదవ్, మాధవులు యాదవ్, శ్రీశైలం యాదవ్, నడికుడ అశోక్ యాదవ్, మురళీ యాదవ్, సంతోష్ యాదవ్, వట్టెల లింగం యాదవ్, పూడూరు రాజు యాదవ్, వెంకటేష్ యాదవ్, పరశురాములు యాదవ్, చీపిరి రాజు యాదవ్, చందు యాదవ్, చంద్రయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి కృషి చేయండి

● మున్సిపల్ కమిషనర్‌కు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన కౌన్సిలర్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్ 02):శ్రీరామ కాలనీలోని సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయాలని జల్ పల్లి మున్సిపల్ 19వ వార్డు కౌన్సిలర్ పల్లపు శంకర్ జల్ పల్లి మున్సిపల్ కమిషనర్ ను కోరారు. జల్ పల్లి మున్సిపల్ కమిషనర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన బి వెంకట రామ్ ను కౌన్సిలర్ పల్లపు శంకర్, జల్ పల్లి మున్సిపల్ బిఆర్ఎస్ నాయకులు షేక్ అఫ్జల్ శనివారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి,దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ. జల్ పల్లి మున్సిపాలిటీ పరిధిలో అనేక సమస్యలు ఉన్నాయని, అందులో ప్రత్యేకంగా శ్రీరామ కాలనీలో మరి దారుణమైన పరిస్థితి నెలకొందని, రోడ్లు, డ్రైనేజీ లాంటి అనేక పెండింగ్ పనులు ఉన్నాయన్నారు. వాటిని పరిష్కరించే విధంగా కృషి చేయాలని కమిషనర్ ను కోరారు. ఈ మేరకు కమిషనర్ స్పందిస్తూ శ్రీరామ కాలనీలో గల సమస్యల పూర్తి వివరాలను తెలియజేస్తే, వాటిని పరిష్కరించే విధంగా కృషి చేస్తానని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జి బాబు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో విద్యార్థులకు మానసికోల్లాసం

● నారాయణ పాఠశాలలో ఘనంగా క్రీడా వారోత్సవాలు






జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్ 02):క్రీడలతో విద్యార్థులకు మానసికోల్లాసం లభిస్తుందని నారాయణ పాఠశాల జిఎం గోపాల్ రెడ్డి, ఏజీఎం రవీంద్రబాబు అన్నారు. జల్ పల్లి మున్సిపాలిటీ, శ్రీ రామ కాలనీ నారాయణ పాఠశాలలో క్రీడా వారోత్సవాలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నారాయణ పాఠశాల జీఎం గోపాల్ రెడ్డి, ఏజీఎం రవీంద్రబాబు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. విద్యార్థులు శారీరకంగా,మానసికమైన ఎదుగుదలకు క్రీడలు ఎంతో దోహదపడతాయని అన్నారు. అనంతరం విద్యార్థులచే గౌరవ వందనాన్ని స్వీకరించారు. స్కూల్ ఆర్ అండ్ డి శివరంజని మాట్లాడుతూ. విద్యార్థులు చదువుతో పాటు ఆటలలో కూడా రాణించి, అనేక రంగాలలో అభివృద్ధి చెందాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు రవికుమార్, డీన్ సుభాష్, స్నేహ, హరిత, లోకేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాళికామాతా పూజలో పాల్గొన్న చైర్ పర్సన్ హేమలతరాజుగౌడ్



మహేశ్వరం,మేజర్‌న్యూస్(నవంబరు 2): తుక్కుగూడ మున్సిపాలిటీ కేంద్రంలో మంకాలమ్మదేవాలయంలో కాళీమాత యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కాళికామాత పూజలో శనివారం చైర్ పర్సన్ బరిగెల హేమలతరాజు గౌడ్ పాల్గొన్ని ప్రత్యేక పూజాలు నిర్వహించారు. ఈ సందర్భంగా హేమలతరాజు గౌడ్ మాట్లాడుతూ... ప్రజలంత సుఖ సంతోషాలతో ఉండాలని భగవతుని కోరారు. ఈ కార్యక్రమంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# జుంటుపల్లి రామస్వామి దేవాలయంలో అన్నదాన వితరణ

● అన్ని ధానాల కన్న అన్నదానం గొప్పది

● అన్నం పరబ్రహ్మ స్వరూపం

యాలాల మేజర్ న్యూస్ (నవంబర్ 02)ః మండలం పరిధిలోని జుంటుపల్లి గ్రామ చివరు పురాతన ప్రసిధిగాంచిన దేవాలయం ఎైన కొండలు పక్కనే గలగలపారే సెలయేర్లు అటు పక్కన జుంటుపల్లి,ప్రాజెక్ట్ అహ్లాదకరమైన పచ్చని పకృతి పంట పొలాలు ప్రసిద్ధిగాంచిన స్వయంభుగా వెలసిన శ్రీసీతారామచంద్ర స్వామి దేవాలయంలో శనివారం అన్నదానం జుంటుపల్లి గ్రామనికి చెందిన బోయపల్లి నర్సిములు గౌడ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు కిషన్ రావు వేదమంత్రోచ్ఛారణలతో అభిషేకం నిర్వహించి మరేన్నో సేవా కార్యక్రమాలు చేపట్టాలని మనసారా ఆశీర్వదించి తీర్ధ ప్రసాదాలను అందజేశారు ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు.



అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదన్నారు. అన్నం పరబ్రహ్మ స్వరూపమన్నారు. ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి కిషన్ రావు, మాజీ చేర్మెన్ పార్థసారథి రావు జుంటుపల్లి మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్ భక్తులు పాల్గొన్నారు.

# పేదల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి ...

● కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గోవర్ధన్ రెడ్డి

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (నవంబర్ 02)ఃపేదల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందని కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. కుల్కచర్ల మండలం పరిధిలోని బండవెల్కిచర్ల గ్రామానికి చెందిన ఉప్పులాంచీ కాంకంటి, నయమద్ బాబా అనారోగ్యంతో బాధ పడుతుండడంతో స్థానిక ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి చొరువుతో బాధితులకు గ్రామ కమిటీ అధ్యక్షుడు పిల్లి నారాయణ, యూత్ అధ్యక్షుడు ప్రభు ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అనారోగ్యంతో బాధపడుతున్న పేదలను ఆదుకునేందుకు ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మహిపాల్ రెడ్డి, ఊరడి ఎల్లప్ప, కూర చెన్నప్ప, జన్వల శ్రీనివాస్ రెడ్డి, చెంచు అంజయ్య, చెంచు రాములు, చెంచు మహేందర్, రవికుమార్, ఎండి ఇమ్రాన్, రకొండ బిచ్చయ్య, నరసింహారెడ్డి, నూరుద్దీన్, రాములు, చంద్రయ్య,



ఎండి.ఆశాం, మాసగల రాములు తదితరులు పాల్గొన్నారు.

# రక్త మైసమ్మ ప్రతిష్టాపనకు వేగంగా సాగుతున్న పనులు

● అమ్మవారి అలయ అభివృద్ధి కోసం విరాళదాతలు తోడ్పాటు



యాలాల మేజర్ న్యూస్ (నవంబర్ 02)ః మండలం పరిధిలోని దౌలపూర్ గ్రామ సమీపంలో నేషనల్ హైవే దగ్గర రక్త మైసమ్మతల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవానికి పనులు వేగంగా సాగుతున్నాయి. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ...... విగ్రహ ప్రాణప్రతిష్ట మహోత్సవానికి ఈ నెల 13 నుంచి అమ్మవారి ఊరేగింపు 14న అగ్ని ప్రతిష్ట ప్రాణ ప్రతిష్ట15 తేది ఉదయం అభిషేకం,అలంకరణ తీర్థప్రసాదాలు అన్నదానం కార్యక్రమాలు రక్తం మైసమ్మ అమ్మవారి ఆవరణంలో ముమ్మరంగా ఏర్పాట్లను గ్రామస్తుల ఆధ్వర్యంలో పనులను పర్యవేక్షిస్తున్నారు. అమ్మవారి అలయ అభివృద్ధి కోసం విరాళ దాతలు ముందుకు వచ్చి దేవాలయ అభివృద్ధి కోసం తోడ్పాటు అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు. యాలాల సోసైటీ వైస్ చేర్మెన్ వడ్డే రాములు, శ్రీనివాస్ యాదవ్, డప్పు అంజి, రెడ్డి నర్సిములు, యం, నర్సిములు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# పత్తి రైతులు తగు జాగ్రత్తలు పాటించాలి

● ఏవో తులసి రామ్



పత్తి పంటను పరిశీలిస్తున్న దృశ్యం

పూడురు మేజర్ న్యూస్ (నవంబర్ 02)ః వర్షాలు, మంచు కురుస్తున్నందున పత్తి రైతులు తగు జాగ్రత్తలు పాటించాలని ఏవో తులసి రామ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని చీలాపూర్ గ్రామంలో పర్యటించి పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు సలహాలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. పత్తి విప్పిన పక్షం రోజుల్లోనే తీయాలని అన్నారు. పత్తిని వేడి ప్రదేశంలో నిలువ చేస్తే(మౌల్డ్) మసి తెగులు వచ్చే అవకాశం ఉందని అన్నారు. తేమ శాతం 8% నుంచి 12%వరకు ఉండేటట్లుగా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతు చీలపూరు మాజీ ఉపసర్పంచ్ రామకృష్ణారెడ్డి, పెంటయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ ఆలయ నిర్మాణానికి ఆర్థిక సాయం



● మాజీ సర్పంచ్ బుచ్చన్న

పూడురు మేజర్ న్యూస్ (నవం బర్ 02)ః హనుమాన్ ఆలయ నిర్మాణానికి దేవనోని గుడా మాజీ సర్పంచ్ బుచ్చన్న 50 వేల రూపాయలు ఆర్థిక సాయని అందజేసినట్లు కమిటీ సభ్యు లు మాజీ సర్పంచ్ భాస్కర్ రెడ్డి తెలిపారు. శనివారం మండల పరిధిలోని సోమన్ గుర్తి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఆలయానికి నగదు ను కమిటీ సభ్యులకు అందజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామాలలో దేవాలయాలు అభివృద్ధి చెందాలని ఆకాంక్షిం చారు. దాతలు ముందుకు వచ్చి ధన రూపేనా వస్తురూపెన సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వెంకటేశ్వర రెడ్డి, కమలాకర్ రెడ్డి, కురుమ వెంకటేష్, అశోక్, శ్రీనివాస్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లాస్థాయి ఖో–ఖో పోటీలకు గౌతమీ మోడల్ స్కూల్ విద్యార్థులు ఎంపిక

● విద్యార్థులను అభినందించిన కారస్పాండెంట్ మైపాల్ రెడ్డి



ఖోఖో పోటీలకు ఎంపికైన విద్యార్థులు.

తాండూరు మేజర్ న్యూస్ (నవంబర్ 02)ః ఉమ్మడి రంగారెడ్డి జిల్లా స్థాయి అండర్ 17 బాలుర విభాగంలో ఖోఖో పోటీలకు వికారాబాద్ జిల్లా తాండూరుకు చెందిన గౌతమి మోడల్ స్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారు.సరూర్ నగర్ స్టేడియం లో జరిగిన అండర్ 17 బాలుర విభాగంలో గౌతమి మోడల్ స్కూల్ లో పదవ తరగతి చదువుతున్న అనిల్ రాథోడ్,చందు యాదవ్ లు ఎంపికయ్యారు.వీరు ఈ నెల రెండోవ వారంలో జరిగే రంగారెడ్డి జట్టు నుండి పోటీల్లో పాల్గొంటారు. ఈ సందర్భంగా గౌతమి మోడల్ స్కూల్ కారస్పాండెంట్ మైపాల్ రెడ్డి మాట్లాడుతూ ఈ స్కూల్ నుంచి ఖోఖో పోటీలకు ఉమ్మడి జిల్లా స్థాయికి ఎంపిక కావడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. చదువుతోపాటు క్రీడల్లో విద్యార్థులు రాణించాలని ఇందుకుగాను ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రత్యేక చొరవ చూపాలని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు ఎంపిక కావడానికి కృషి చేసిన డైరెక్టర్ సంగారెడ్డి,ప్రిన్సిపల్ కొండారెడ్డి, పిఈటీ గఫ్ఫార్ తోపాటు, ఉపాధ్యాయ బృందం ను, విద్యార్థులను మైపాల్ రెడ్డి అభినందించారు.

# గాజుల శాంత్ కుమార్‌కు సన్మానం చేసిన రమేష్ కుమార్



తాండూరు మేజర్ న్యూస్ (నవంబర్ 02)ః తాండూరు పట్టణానికి చెందిన గాజుల శాంత్ కుమార్ ను శనివారం నాడు బీజేపీ పార్టీ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు యు. రమేష్ కుమార్ సన్మానించారు శాంతు బి ఎస్ ఎన్ ఎల్ మెంబర్ గా నియామకం వడంతో బీజేపీ నేతలు ఆయన నివాసానికి వెళ్లి సన్మానం చేశారు ఈ సందర్భంగా రమేష్ కుమార్ మాట్లాడుతూ నాలుగు దశాబ్దాల కు పైగా శాంతు బీజేపీ పనిచేస్తున్నారు అని అన్నారు అయనను కేంద్ర ప్రభుత్వం మెంబర్ గా నియమించింది అని తెలిపారు ఈ కార్యక్రమం లో బీజేపీ పార్టీ నేతలు కృష్ణ ముదిరాజ్, కౌన్సిలర్స్ సాహు శ్రీలత, లలిత, బీజేపీ నేత బద్రు తదితరులు ఉన్నారు.

# కేజీబీవీని ఆకస్మిక తనిఖీ చేసిన తహసిల్దార్ మురళీధర్...



రికార్డులు పరిశీలిస్తున్న తహసిల్దార్.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (నవంబర్ 02)ఃకుల్కచర్ల మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయాన్ని శనివారం కుల్కచర్ల మండల తహసిల్దార్ మురళీధర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోనే మౌలిక వసతులను పరిశీలించి పాఠశాలలో పలు రికార్డులను పరిశీలించారు. 10 మరియు ఇంటర్మీడియట్ లో మంచి ఉత్తీర్ణత సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని చెప్పారు. అనంతరం పాఠశాలలో భోజన సదుపాయాన్ని పరిశీలించి సంతృప్తి చెందారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రత్యేక అధికారిని దేవి కిషన్, ఉపాధ్యా బృందం పాల్గొన్నారు.

# కీసరగుట్ట శ్రీరామలింగేశ్వరుడికి ఈటెల ప్రత్యేక పూజలు

● స్వామివారి ఆశీర్వాచనం చేసిన ఆలయ ఈవో సుదాకర్‌రెడ్డి, చైర్మన్ నాగ లింగంశర్మ

● అనంతరం కీసరలోని జిల్లా స్వచ్ఛభారత్ కన్వీనర్ చినింగని సుదాకర్ నివాసంలో అల్పహారం



కీసరలోని చినింగని సుదాకర్ నివాసంలో అల్పహారం చేస్తున్న ఈటెల.

కీసర,మేజర్‌న్యూస్ః కార్తీక మాసం ప్రారంభోత్సవం పురస్కరించుకొని మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ కీసరగుట్ట భవాని శ్రీ రామలింగేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. గర్భగుడిలోని మూలవిరాట్ స్వామివారికి ఈటెల పంచామృతాలతో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్తికమాసం ప్రారంభోత్సవంకు రావాలని కీసరగుట్ట ఈవో సుదాకర్‌రెడ్డి, చైర్మన్ తటాకం నాగలింగంశర్మ ఆహ్వానం మేరకు ఎంపి ఈటెల శనివారం విచ్చేసి పాల్గొన్నారు. ఆయన స్వామివారి దర్శనంకు కీసరగుట్టకు రావడంతో భాజాపా



కీసరగుట్ట స్వామివారి సేవలో మల్కాజ్‌గిరి ఎంపి ఈటెల రాజేందర్.

పార్టీ నేతలు పెద్ద ఎత్తున్న హజరైయ్యారు. పూజల అనంతరం ఎంపి ఈటెల రాజేందర్‌కు ఆలయ పండితులు మహామండపంలో స్వామివారి శేషవస్త్రాలతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఎంపి ఈటెల రాజేందర్ పార్టీ నేతలతో కలిసి కీసరలోని జిల్లా స్వచ్ఛభారత్ కన్వీనర్ చినింగని సుదాకర్ నివాసంలో ఆల్పహారం బుజించి యోగ క్షేమాలు ఆడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పట్లోళ్ళ విక్రంరెడ్డి, ఘట్కేసర్ మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లాల తిరుమల రెడ్డి, మండల అధ్యక్షులు దేశం మల్లేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ సింగిరెడ్డి వెంకట్ రెడ్డి, నాగారం కౌన్సిలర్ బీజ్జ శ్రీనివాస్ గౌడ్, రాగుల అశోక్ ముదిరాజ్, మెట్టు కృష్ణ యాదవ్, చినింగని సుధాకర్, గుండెబోయిన ఐలయ్య యాదవ్, నక్క కిషోర్ గౌడ్, కోల బాలరాజు యాదవ్, నల్ల వెంకట్ రెడ్డి, ఏలూరి సత్యనారాయణ, మెట్టు మహేందర్ యాదవ్, గోసుల శ్రీనివాస్, వుట్కూరి పవన్ గౌడ్, బండారు శ్రీనివాస్ రెడ్డి, అబ్రబోయిన నాగరాజు, యంజాల రామక్రిష్ణ గౌడ్, గూడూరు నవీన్ రెడ్డి, నల్ల నారాయణ్ రెడ్డి, మల్లారెడ్డి, ఆంజనేయులు, సత్యానారాయణ, నాగరాజు పలువురు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన బండారి రవీందర్



మేడ్చల్ మాజీ శాసనసభ్యులు సుధీర్ రెడ్డికి, పీర్జాదిగూడ మేయర్ అమర్ సింగ్ కి శుభాకాంక్షలు తెలుపుతున్న బండారి రవీందర్

మేడిపల్లి మేజర్ న్యూస్ (నవంబర్ 02)ః మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డితో పాటు పీర్జాదిగూడ నగర మేయర్ అమర్ సింగ్ ని దీపావళి పండుగ నేపథ్యంలో పీర్జాదిగూడ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారి రవీందర్ వారిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విహారికా కాలనీ అధ్యక్షులు ఎస్.సుధాకర్, దంతూరి వెంకటేష్ గౌడ్ 15 వ డివిజన్ యువజన నాయకుడు బత్తి సుమిత్ పాల్ రెడ్డి తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

### ఆరు రోజులుగా కొనసాగుతున్న

# దళితుల భూ పోరాటం



పోరాటం చేస్తున్న దళిత రైతులు

కందకూరు, మేజర్‌న్యూస్ (నవంబర్ 02): దళితులకు చెందిన ఇనాం భూములను రికార్డులు మార్పిడి చేశారని గత ఆరురోజులుగా పోరాటం చేస్తున్నారు. మండలంలోని నేదునూరు రెవెన్యూ పరిధిలోని సర్వేనంబర్ 154లో 1-35 గుంటల ఇనాం భూమి ఎలాంటి ఫైల్ నంబర్ లేకుండా మునగాల వెంకట్ రెడ్డి పేరును రికార్డులలో

**మద్దతు తెలిపిన సీపీఎం నాయకులు**

ఎక్కించారని గ్రామానికి చెందిన పేద దళితరైతులు ఆందోళన చేపట్టారు. పోరాటంలో భాగంగా శనివారం నేదునూరు గ్రామ శాఖ కార్యదర్శి మిద్దె యాదయ్య అధ్యక్షతన సీపీఎం పార్టీ కందుకూరు మండల కార్యదర్శి బుడ్డీరపు శ్రీనివాస్ మద్దతు తెలుపుతూ...

దళితులకు చెందిన ఇనాం భూమి పట్టా కాలంలో వచ్చి ఎలాంటి ఫైల్ నెంబర్ లేకుండా మునగాల వెంకట్‌రెడ్డి పేరు ఎక్కించడం విడ్డూరంగా ఉందని అన్నారు. నాటి మాజీ సర్పంచ్ మునగాల లింగారెడ్డి ప్రోద్భలంతో రికార్డు మార్పిడి చేశారని ఆరోపించారు. ఇనాం భూమి పేద రైతులకు దక్కే వరకు సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు అంకగళ్ళ కుమార్, గ్రామ పెద్దలు రంగని జంగయ్య, రంగని చెన్నయ్య, ఆదిరాల నర్సింహ, భిక్షపతి, మిద్దె గణేష్,గోపన్ జంగయ్య, జగన్,నాగని యాదయ్య, మిద్దె రాజయ్య, గోపని శ్రీనివాస్, బొర్ర సురేష్, మహిళలు పాల్గొన్నారు.

## రిజర్వేషన్ల దామాషాపై 7న అభ్యంతరాల స్వీకరణ

● మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 02)ః తెలంగాణలో స్థానిక సంస్థలఎన్నికల్లో కల్పించాల్సిన అవసరమైన రిజర్వేషన్ల దామాషాను పేర్కొనే విషయంలో ఆసక్తి కలిగిన పార్టీల నుంచి, ప్రజల నుంచి అభ్యర్ధనలు, సలహాలు, అక్షేపనలు ఈ నెల 7వ, తేదీన ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు స్వీకరించనున్నట్టు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం పొట్రు శనివారంతెలిపారు.బహిరంగ విచారణను తెలంగాణ బీసీ కమిషన్, రంగారెడ్డి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ నేతృత్వంలోని సభ్యులు రాపోలుజయప్రకాశ్, తిరుమలగిరి సురేందర్,బాలలక్ష్మి, మెంబర్ సెక్రటరీతో కూడినసభ్యుల బృందం ప్రజాభిప్రాయ సేకరణనిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. కావున ఆయా కులాల స్థితిగతులపై తెలంగాణ బీసీ కమిషన్ బృందానికి పై మేరకు అభిప్రాయాలు తెలపాలని కోరారు. పూర్తి సమాచారం కోసం. www.telangana.gov.in వెబ్ సైట్‌లో సంప్రదించాలని సూచించారు.

### మెస్ చార్జీలు పెంపుకోసం ప్రత్యేక చొరవ తీసుకున్న

# ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రికి ధన్యవాదాలు

● ఆర్.కృష్ణయ్య పోరాటాల వల్లే మెస్ చార్జీలు పెంపు

● విద్యార్థులకు ఇకనైనా నాణ్యమైన భోజనం అందించాలి

● బీసీ వసతి గృహాలకు, గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలి

● జాతీయ బీసీ సంఘం కార్యవర్గ సభ్యులు రాజ్ కుమార్ వెల్లడి

తాండూరు మేజర్ న్యూస్ (నవంబర్ 02)ః తెలంగాణ రాష్ట్రంలోని పేద,బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల శ్రేయస్సు కోసం మెస్స్ చార్జీలు పెంపు కోసం ప్రత్యేక నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కులకు జాతీయ బీసీ సంఘం కార్యవర్గ సభ్యుడైన రాజ్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు శనివారం నాడు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. మెస్ చార్జీలు పెంపు కోసం జాతీయ బీసీ సంఘం అధ్యక్షులైన ఆర్.కృష్ణయ్య ఎన్నో పోరాటాలు చేసారని అందుకు అనుగుణంగానే ప్రభుత్వం మెస్ చార్జీలు పెంచింది అని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ వసతి గృహాల్లో,గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులకు మెస్ చార్జీలు,కాస్మెటిక్ చార్జీలు పెంచడం అభినందనీయమని రాజ్ కుమార్ తెలిపారు. గతంలో మూడు




నుంచి ఏడో తరగతి వరకు 950 ఉండగా ఇప్పుడు 1330 వరకు ఎనిమిది నుండి పదో తరగతి వరకు 1100 ఉండగా ఇప్పుడు 1540 వరకు కాలేజి విద్యార్థులకు 1500 ఉండగా ఇప్పుడు 2100 వరకు పెంచడం హర్షణీయమని ఆయన అన్నారు. మెస్ చార్జీలు పెంపు కోసం ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి తోపాటు బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ల ప్రత్యేక కృషి ఉంది అన్నారు. ఈ మెస్ చార్జీలు పెంచడంతో రాష్ట్రంలోని వివిధ వసతి గృహాల్లో ఉన్న ఏడూ లక్షల అరవై ఐదు వేల ఏడూ వందల ఐదు మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరుతున్నదని ఆయన అన్నారు. అదే విధంగా బీసీ హాస్టళ్లకు, గురుకులాలకు సొంత భవనాలు లేవని, విద్యార్థుల భవిష్యత్తు ను దృష్టిలో పెట్టుకొని కొత్త భవనాలు నిర్మించాలని రాజ్ కుమార్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.అధికారులు ఇప్పటికైనా విద్యార్థులకు నాణ్యమైన భోజనాలు అందించి,విద్యార్థుల భవిష్యత్తును బంగారు భవిష్యత్తుగా మార్చడం కోసం ప్రతిఒక్కరు కృషి చేయాలని రాజ్ కుమార్ కోరారు.

# పార్కింగ్ స్థలం కబ్జా

## చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

● కమీషనర్‌కు వినతిపత్రం అందజేసిన కార్పోరేటర్ విజయలక్ష్మీరాజు ముదిరాజ్



బాలాపూర్, మేజర్‌న్యూస్ ( నవంబర్ 02): జనప్రియ మహనగరం ఐదవ బ్లాక్ పార్కింగ్ స్థలం కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కార్పోరేటర్ విజయలక్ష్మి రాజు ముదిరాజ్ కమీషనర్ జ్ఞానేశ్వర్‌కు శనివారం మున్సిపల్ కార్యాలయంతో వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ.. గత 23 సంవత్సరాల నుండి జనప్రియ మహానగర్ ఐదో బ్లాక్‌లో 118 ప్లాట్‌లలో నివ సిస్తున్నారని, కొందరు కబ్జా స్థలాన్ని కబ్జాచేసి షెటర్లు వేస్తున్నారన్నారు. పాట్ల యజమానులు ఎందుకు వేస్తున్నారని అడగగా,బరాబర్ వేస్తాం ఎక్కడ ఫిర్యాదు చేస్తారో చేసుకోండని కబ్జా చేసినవారు జనప్రియ వాసులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని కార్పోరేటర్ కమీషనర్ కు విన్నవించారు. పార్కింగ్ స్థలాన్ని కబ్జా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కమీషనర్‌నర్ కోరినట్లు ఆమె తెలిపారు. కమీషనర్ వెంటనే స్పందించి చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చినట్లు కార్పోరేటర్ తెలిపారు.

# ఇమ్యూనైజేషన్‌పై ముగిసిన రెండు రోజుల జిల్లా స్థాయి శిక్షణ తరగతులు

● శిక్షణ పొందిన వారు ఆరోగ్య సేవలను మెరుగు పరచుకోవాలి ● డాక్టర్: టీ. రఘునాథ స్వామి





మేడ్చెల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 02)ః ఇమ్యూనైజేషన్ పై శిక్షణ పొందిన వారు ఆరోగ్య సేవలను మెరుగు పరచుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్: టి. రఘునాథ స్వామి పేర్కొన్నారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డా. టి. రఘునాథస్వామి, జిల్లా వ్యాక్సినేషన్ అధికారి డా. ఎమ్. సరస్వతి ఆధ్వర్యంలో రొటీన్ ఇమ్యూనైజేషన్ పై రెండు రోజుల జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. శిక్షణ కార్యక్రమం ప్రజావాణి హాల్, సమ్మిళిత జిల్లా కార్యాలయ సంక్షేత్రంలో జరిగింది. ఈ శిక్షణలో రాష్ట్ర స్థాయి శిక్షకులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, బస్తీ దవాఖాన, పల్లె దవాఖాన వైద్య అధికారులకు మార్గనిర్దేశం చేశారు. డాక్టర్: టి. రఘునాథ స్వామి మాట్లాడుతూ?వాక్సిన్ కవర్‌ను పెంచడం, ఆరోగ్య సేవల అందుబాటును మెరుగుపరచడం లక్ష్యంగా ఈ శిక్షణను నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా ఆరోగ్య శాఖ ప్రాథమిక ఆరోగ్య సేవల్లో సమగ్రతను సామర్థ్యాన్ని పెంచడానికి కృషి చేస్తోంది అని తెలిపారు.

# తాండూరులో భవిష్య రెడ్డిని సన్మానించిన బీజేపి నేత రమేష్ కుమార్



భవిష్య రెడ్డిని సన్మానిస్తున్న యు. రమేష్

తాండూరు మేజర్‌న్యూస్ (నవంబర్ 02)ః హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అండర్ 15(బిసిసిఐ గర్ల్స్ అండర్ 15 ట్రోఫీ) రాష్ట్ర జట్టులో మొట్ట మొదటి సారిగా వికారాబాద్ జిల్లా నుంచి అర్హత సాధించిన సి.భవిష్య రెడ్డి తండ్రి సి కరుణాకర్ రెడ్డిని బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు. రమేష్ కుమార్ సన్మానించారు. శనివారం తాండూరులోని క్రికెట్ అకాడమిలో సన్మానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తాండూరు నుండి భవిష్యరెడ్డి ఎన్నిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, ప్రభుత్వం గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలని డిమాండ్ చేశారు. భవిష్యరెడ్డి కి కూడా రాష్ట్రప్రభుత్వం సరైన సహకారాన్ని అందిస్తే జాతీయ స్థాయిలో కూడా రాణించగలదన్నారు. వారితో పాటు క్రీడాకారులు కేశవులు, చారి, ప్రతాప్, రాంప్రసాద్‌శ్రీవర్ధన్, పవన్, ఓంకార్, విశాల్ లు పాల్గొన్నారు.

# ప్రజా ఆరోగ్యాలపై ప్రైవేటు ఆసుపత్రులు ఉదారత చూయించాలి

● సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు కె. రాజిరెడ్డి



దోమ, మేజర్‌న్యూస్ (నవంబర్ 02)ః గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్యాలపట్ల ప్రైవేటు ఆసుపత్రులు ఉదారత చూయించాలి అని దోమ మండల సర్పంచుల సంగం మాజీ అధ్యక్షులు కె రాజిరెడ్డి పోర్కొన్నారు. శనివారం దోమ గ్రామ పంచాయతీ ఆవరణలో సాధన మల్టీ స్పెషయాలిటి ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం ను ప్రారంభించి గ్రామస్తులతో కలిసి ఉచిత వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా శిబిరంలో అందించే వైద్య పరీక్షలు ఉచిత మందుల పంపిణి గురుంచి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రులకు వస్తే ఫీజు లు కూడా తక్కువగా తీసుకోవాలని సూచించారు. ప్రజలు ఆరోగ్యాంగా ఉండేలా రోజూ వారి తీసుకునే ఆహార సలహాలు ఇతర సూచనలు అందించాలని వైద్య బృందాన్ని కె రాజిరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ పరిగి వెంకటయ్య ,డాక్టర్ అన్వర్, ఆస్పత్రి సిబ్బంది రామస్వామి,మాలి శివకుమార్ రెడ్డి గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కస్తూర్బాగాంధీ ఎస్ఓగా ఆర్. చైతన్య



దోమ, మేజర్‌న్యూస్ (నవంబర్ 02)ః కస్తూర్బా గాంధీ పాఠశాల ఎస్ఓగా ఆర్. చైతన్య శనివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ విధులు నిర్వహించిన పద్మజ ఇతర ప్రాంతానికి బదిలీపై వెళ్లగా కొంత కాలంగా ఇంచార్జి బాధ్యతలతో అధికారులు పాఠశాలను నడిపించారు. కాగా, శనివారం కుల్కచర్ల మండలంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో మ్యాథమెటిక్స్ బోధించే ఆర్. చైతన్యకు పదోన్నతిలో భాగంగా ఎస్ఓగా బాధ్యతలను కల్పిస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఆమె శనివారం బాధ్యతలు స్వీకరించారు.

# మతి భ్రమించి మాట్లాడుతున్న భాజపా ఎమ్మెల్యే

● పీసీసీ ప్రధాన కార్యదర్శి డా.పట్లోళ్ళ రఘువీర్ రెడ్డి



ధారూర్, మేజర్ న్యూస్ (నవంబర్ 02)ః భాజపా శాసన సభ పక్ష నేత మహేశ్వర్ రెడ్డి మతి భ్రమించి మాట్లాడుతున్నారని పీసీసీ ప్రధాన కార్యదర్శి డా.పట్లోళ్ళ రఘువీర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వచ్చే ఏడాది కల్లా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ ధింపేస్తారని అన్న మహేశ్వర్ రెడ్డి వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించారు. భాజపా నాయ కులకు ఇతర పార్టీల ప్రభుత్వాలను, ముఖ్యమంత్రు లను దించడం తప్ప వేరే ధ్యాస లేదని అన్నారు. తెలంగాణా ప్రజల తో కాంగ్రెస్ పార్టీకి బలమైన అనుబంధం ఉందని మరో పది సంవత్సరాల పాటు తెలంగాణా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటదని ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి తెలంగాణా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుంటే కేంద్రం నుండి రావాల్సిన నిధులు తీసుకురాకుండా భాజపా నాయకులు చౌక బారు విమర్శలు చేస్తే ఊరుకునేది లేదని మహారాష్ట్ర ఎన్నికల తర్వాత ఎన్డీయే ప్రభుత్వం పడిపోతుందని ఆయన అన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

కమీషనర్ భాస్కర్ రెడ్డి



కీసర,మేజర్ న్యూస్(నవంబర్,2):
శనివారం రోజున నాగారం పురపాలక సంఘ పరిధిలో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను మున్సిపల్ కమిషనర్ ఎస్. భాస్కర్ రెడ్డి పరిశీలించారు. ఈ సర్వేలోని ఎన్యుమరేటర్లు డోర్ టు డోర్ సర్వే చేస్తున్నారు.ఈ సందర్భంగా, మున్సిపల్ కమిషనర్ ఎన్యుమరేటర్లతో మాట్లాడుతూ... ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుటుంబ సర్వేను పకడ్బందీగా చేపట్టాలని అన్నారు. సర్వే సమయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చొరవ తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ కే. చంద్రశేఖర్ మరియు ఇతర ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు.

# అంగ రంగా వైభవంగా మైబు సుభాని దర్గా ఉత్సవాలు

● దర్గా ఉత్సవ కమిటీ అధ్యక్షుడు చాంద్ పాషా



చౌడాపూర్, మేజర్ న్యూస్ (నవంబర్ 02)ః
చౌడాపూర్ మండల పరిధిలోని మందిపాల్ గ్రామంలో దర్గా ఉత్సవ కమిటీ అధ్యక్షుడు నయాబ్ స్వామి చాంద్ పాషా గ్యారీమ్ నెలవంక సందర్భంగా మైబు సుభాని దర్గా దగ్గర దర్గా గంధం ఉత్సవాలు మత పెద్దల ఆధ్వర్యంలో అంగ రంగా వైభవంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మైబు సుభాని దర్గా ఉత్సవ కమిటీ అధ్యక్షుడు నయాబ్ స్వామి చాంద్ పాషా మాట్లాడుతూ అల్లా, ఖురాన్ ఆశీస్సులు ప్రజలందరిపై ఉంచి ఆయురారోగ్యాలతో ఉండేలా వారి యొక్క కోరికలను తీర్చాలని దర్గాకు వేడుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి, నయాబ్ స్వామి, లాలూపాషా, హాజీ, ఖాజా, ముజ్జు, సాయి, మహిళలు,గ్రామ ప్రజలు ,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కనకదుర్గ వైన్స్‌లో చోరీ...

● మద్యం బాటీళ్లు, నగదును ఎత్తుకెళ్లిన దుండగులు
● పెద్దేముల్ మండల కేంద్రంలో ఘటన




పెద్దేముల్, మేజర్‌న్యూస్ (నవంబర్ 02)ః పెద్దేముల్ మండల కేంద్రంలోని కనకదుర్గ వైన్స్‌లో చోరీ జరిగింది.పెద్దేముల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...మండల కేంద్రంలోని వైన్స్ షాప్‌లో పనిచేసే కళాల్ రాజు అనే వ్యక్తి రోజు మాదిరిగానే శుక్రవారం రాత్రి సుమారు 10:30 సమయంలో షాప్ మూసివేసి వెళ్లినాడు. కాగా గుర్తు తెలియని వ్యక్తులు షాప్ వెనుక భాగంలోని కిటికీ ఇనుప చువ్వలను తొలగించి అందులో నుండి లోపలికి వెళ్లి గల్లా పెట్టేలో ఉన్న సుమారు 5000 రూపాయలు మరియు బ్లెండర్ స్ప్రైడ్ హాఫ్ బాటిల్లు ఎత్తు కెళ్లినట్టి తెలిపారు.ఈ విషయమై కళాల్ రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని,త్వరలో దొంగలను పట్టుకుంటామని ఎస్ ఐ గిరి తెలిపారు.




# అభిషేకములు, దర్శన టికెట్లు ఆన్ లైన్‌లో అందుబాటులో...

కీసర గుట్ట ఏవో కట్టా సుధాకర్ రెడ్డి

కీసర,మేజర్ న్యూస్(నవంబర్,2):
కీసరగుట్టలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం కార్తీక మాసం సందర్భంగా భక్తుల కోసం ప్రత్యేకంగా అభిషేకములు మరియు దర్శన టికెట్లు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంటాయి. ఈ సేవలు ప్రతి ఆదివారము, సోమవారము మరియు కార్తీక పౌర్ణమి రోజున అందించబడుతున్నాయి. టికెట్లు పొందడానికి, భక్తులు keesaragutta.telangana.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు. భక్తులు ఈ అవకాశాన్ని ఉపయోగించి స్వామి దర్శనాన్ని సులభంగా పొందవచ్చని కీసర గుట్ట శ్రీ రామ లింగేశ్వర స్వామి ఆలయ ఏవో కట్టా సుధాకర్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.

# ఎయిర్‌పోర్ట్ కౌన్సిల్ ఇంటర్నేషనల్ ఆసియా పసిఫిక్ & మిడిల్ ఈస్ట్ కొత్త అధ్యక్షుడిగా జిఎంఆర్ ఎస్‌జికే కిషోర్



శంషాబాద్ మేజర్ న్యూస్ (నవంబర్ 02) : ఎయిర్‌పోర్ట్ కౌన్సిల్ ఇంటర్నేషనల్ (ఏసిఐ) ఆసియా పసిఫిక్ & మిడిల్ ఈస్ట్ కొత్త అధ్యక్షుడిగా జిఎంఆర్ ఎయిర్‌పోర్ట్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మరియు చీఫ్ ఇన్నోవేషన్ ఆఫీసర్ ఎస్ జి కే కిషోర్ నియమితులయ్యారు. కంబోడియా ఎయిర్‌పోర్ట్స్ బోర్డ్ డైరెక్టర్/విఎన్‌సీ ఎయిర్‌పోర్ట్స్ రీజినల్ డైరెక్టర్ ఇమ్మాన్యుయేల్ మెనాంటెయు వారసుడు. కొత్త రాష్ట్రపతి 2025 జనవరి 1 నుంచి రెండేళ్ల పదవీ కాలానికి బాధ్యతలు స్వీకరించనున్నారు. ఎస్ జి కే కిషోర్ తన కొత్త పాత్రను ఉద్దేశించి మాట్లాడుతూ... అధ్యక్షుని పాత్రను స్వీకరించడం మరియు నా పూర్వీకుడు ఇమ్మాన్యుయేల్ మెనాంటెయు యొక్క విశేషమైన పనిని కొనసాగించడం నాకు ఎంతో గౌరవంగా ఉందన్నారు. మేము భవిష్యత్తు వైపు చూస్తున్నప్పుడు, మా ప్రాంతంలోని విమానయాన పరిశ్రమ తదుపరి పెద్ద దశ వృద్ధికి సిద్ధంగా ఉన్నందున పర్యావరణ స్థిరత్వం, ఆవిష్కరణలు మరియు విమానాశ్రయాల ఆర్థిక స్థితిస్థాపకతను నిర్ధారించడంపై మా సమిష్టి దృష్టి ఉంటుందన్నారు.కొత్త ప్రెసిడెంట్ మరియు కొత్తగా ఎన్నికైన సభ్యులకు అభినందనలు తెలుపారు. ఇమ్మాన్యుయేల్ మెనాంటెయు ఇలా అన్నారు "ఇది అసాధారణమైన రెండు సంవత్సరాలు, ముఖ్యంగా ఆర్థిక మరియు పర్యావరణానికి సంబంధించి మా కీలక కార్యక్రమాలు మరియు వ్యూహాత్మక ప్రాధాన్యతలను అభివృద్ధి చేయడంలో మేము గణనీయమైన చర్యలు తీసుకున్నాము. విమానాశ్రయాల స్థిరత్వం. ప్రాంతమంతటా మా న్యాయవాదాన్ని బలోపేతం చేయడానికి అనుమతించిన మా బోర్డు వారి మద్దతుకు నేను కృతజ్ఞుడను. నేను మిస్టర్ కిషోర్‌కు నాయకత్వాన్ని అప్పగిస్తున్నందున, అతని మార్గదర్శకత్వంలో, ఏసీఐ ఆసియా-పసిఫిక్ %ฉ% మిడిల్ ఈస్ట్ మా ప్రాంతంలోని విమానాశ్రయాలకు శక్తివంతమైన న్యాయవాదిగా కొనసాగుతుందని నేను విశ్వసిస్తున్నాను. కొత్తగా ఎన్నికైన బోర్డు సభ్యులందరికీ నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తు న్నాను. అధ్యక్షుడిగా, ఎస్ జి కే కిషోర్ ఈ వృద్ధికి తోడ్పాటు అందించడంలో మరియు నడిపించడంలో ముందంజలో ఉంటారు. అతని నాయకత్వం ప్రాంతీయ ప్రమాణాలను పెంపొందించడం, సభ్యుల మధ్య సహకారాన్ని పెంపొందించడం మరియు వేగంగా విస్తరిస్తున్న ఈ విమానయాన ప్రకృతి దృశ్యానికి ప్రత్యేకమైన సవాళ్లను పరిష్కరించడంపై దృష్టి పడుతుంద న్నారు. ఈ నియామకంలో భారతదేశ ప్రభావాన్ని మరింత బలోపేతం చేస్తుంది, సభ్య విమానాశ్రయాలలో ఆవిష్కరణ, స్థిరత్వం మరియు ఆర్థిక పురోగతిని నడిపించే ప్రపంచ భాగస్వామ్యాలకు మద్దతు ఇస్తుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న విమానయాన మార్కెట్లలో భారతీయ విమానయానం ఒకటి. ఇది ప్రస్తుతం, ప్రపంచవ్యాప్తంగా మూడవ అతిపెద్ద దేశీయ మార్కెట్. పెరుగుతున్న డిమాండ్, ప్రభుత్వ అనుకూల విధానాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి మరియు అత్యాధునిక ఆవిష్కరణలతో, భవిష్యత్తు వాగ్దానాన్ని కలిగి ఉంది. మిస్టర్ కిషోర్ నియామకం భారత విమానయాన పరిశ్రమలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. భారతదేశం ఏవియేషన్ ల్యాండ్‌స్కేప్‌లో ఉందని గేమ్ ఛేంజర్ యొక్క సాక్ష్యం మరియు ఏసిఐ వంటి ప్రతిష్టాత్మక ప్రపంచ ఫోరమ్‌లో ఈ ప్రాతినిధ్యం స్వాగతించదగిన చర్య. ఇది ఈ రంగంలో కీలక పాత్రధారిగా భారతదేశం యొక్క పాత్రను బలోపేతం చేయడమే కాకుండా ప్రపంచ ఆటగాళ్లతో సహకారాన్ని పెంపొందించుకుంటూ సవాళ్లు మరియు అవకాశాలను పరిష్కరించడంలో కూడా సహాయపడుతుంది. ఈ కొత్త పరిణామం భారతదేశాన్ని పునరుద్ధరించిన వెలుగులో పునఃపరిశీలిస్తుంది మరియు భారతదేశం అటువంటి ప్రతిష్టాత్మక ప్రపంచ ఫోరమ్‌లో గ్లోబల్ ప్లేయర్‌గా మారడానికి సహాయపడుతుందన్నారు. ఆసియా-పసిఫిక్ & మిడిల్ ఈస్ట్ 47 సభ్య దేశాలు ప్రాంతాలలో 600 పైగా విమానాశ్రయాల ప్రయోజనాలను సూచిస్తుంది. ఆసియా-పసిఫిక్ & మధ్యప్రాచ్య ప్రాంతం విమాన ప్రయాణంలో వేగవంతమైన వృద్ధిని సాధిస్తుందని అంచనా వేయబడింది, ప్రయాణీకుల రద్దీ 2042 నాటికి ప్రస్తుత 3.4 బిలియన్ల నుండి 9.7 బిలియన్లకు పెరుగుతుందని అంచనా వేయబడింది-ఇది ప్రపంచ ప్రయాణీకుల రద్దీలో దాదాపు సగం ఈ ప్రాంతం ఎయిర్‌పోర్ట్ కౌన్సిల్ ఇంటర్నేషనల్ (ఎ సీఐ)లో అతిపెద్దది మాత్రమే కాకుండా ప్రపంచవ్యాప్తంగా వేగంగా అభివృద్ధి చెందుతున్నది, ఆసియా-పసిఫిక్ మరియు మిడిల్ ఈస్ట్ రీజియన్‌లలో టాప్ 10 గ్లోబల్ ఫాస్ట్ గ్రోయింగ్ మార్కెట్‌లకు నిలయంగా ఉంది, ఇది విమాన ప్రయాణానికి పెరుగుతున్న డిమాండ్‌ను నొక్కి చెబుతుంది. ఆసియా-పసిఫిక్ & మిడిల్ ఈస్ట్ ప్రధాన కార్యాలయం హాంకాంగ్‌లో ఉంది మరియు మిడిల్ ఈస్ట్ కార్యాలయాన్ని రియాద్‌లో (కింగ్‌డమ్ ఆఫ్ సౌదీ అరేబియా) కలిగి ఉంది. ఆసియా-పసిఫిక్ & మిడిల్ ఈస్ట్ విమానాశ్రయ నిర్వహణ మరియు కార్యకలాపాలలో వృత్తిపరమైన నైపుణ్యాన్ని ప్రోత్సహించడానికి విమానాశ్రయ సభ్యుల సమిష్టి ప్రయోజనాలను సూచిస్తుంది. ఆసియా-పసిఫిక్ & మిడిల్ ఈస్ట్ యొక్క లక్ష్యం పాలసీల కోసం వాదించడం మరియు వారి ప్రయాణీకులకు, ఉద్యోగులు మరియు వాటాదారులకు సేవ చేయడానికి దాని సభ్యుల సామర్థ్యాన్ని బలోపేతం చేసే సేవలను అందించడమన్నారు.

# పాలమాకుల కేజీబీవీ పాఠశాల పనులను పరిశీలించిన సంఘ సేవకులు సిద్దు రెడ్డి



శంషాబాద్, మేజర్ న్యూస్ (నవంబర్ 02) : శంషాబాద్ మండల పరిధిలోని పాలమాకుల కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం సంఘ సేవకులు కందకండ్ల సిద్దు రెడ్డి తన సొంత నిధులతో పాఠశాలలో మౌలిక సదుపాయాలు నిర్వహిస్తున్నారు. ఈ పనులను నిన్న పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ పాఠశాల ల్లో ఇంకా ఏమైనా అవసరాలు ఉంటే మాతో చెప్తే వాటిని తీర్చడానికి ప్రయత్నం చేస్తామని విద్యార్థులకు హామీ ఇచ్చారు. ప్రస్తుతం ఈ పాఠశాలకు రంగులు మంచినీటి కోసం 1000 లీటర్ల సామర్థ్యం గల మినరల్ వాటర్ ఫిల్టర్ ఏర్పాటు చేసి విద్యార్థులకు ఇవ్వనున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిద్దు రెడ్డి మాట్లాడుతూ అందరూ బాగా చదువుకోవాలి ప్రయోజకుడు కావాలి మీ తల్లిదండ్రులకు దేశానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులతో చెప్పారు. మీ స్కూల్లో డ్రిల్ మాస్టర్ లేకపోతే మా స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా అందిస్తామని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో మీకు ఎలాంటి అవసరం ఉన్నా మీ సిద్దు రెడ్డి అందుబాటులో ఉంటాడని విద్యార్థులకు భరోసా నిచ్చారు. అనంతరం విద్యార్థులతో స్వీట్లు పంచుకొని టపాసులు పేల్చి దీపావళి వేడుక నిర్వహించుకున్నారు.



# కుమ్మరసంఘం మండల అధ్యక్షుడికి పలువురి పరామర్శ



శశివర్ధన్‌ను పరామర్శిస్తున్న తెలంగాణ కుమ్మరసంఘం నాయకులు

మాడ్గుల, మేజర్‌న్యూస్(నవంబర్ 02): మాడ్గుల మండలం కలకొండ గ్రామానికి చెందిన తెలంగాణ కుమ్మర సంఘం మండలాధ్యక్షులు ఎగిరిశెట్టి శశివర్ధన్‌ప్రజాపతి తండ్రి ఎగిరిశెట్టి భీమయ్య ప్రజాపతి గతకొన్ని రోజుల కిందట కుక్కకాటుకు గురై హైద్రాబాద్‌లోని మమత ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందారు. ఈ మేరకు శనివారం తెలంగాణ కుమ్మర సంఘం రాష్ట్ర నాయకులు సిరుసవాడ శ్రీనివాస్ ప్రజాపతి, సిరుసవాడ చంద్రశేఖర్ ప్రజాపతి, సిరుసవాడ సతీష్ ప్రజాపతి, టియుడబ్ల్యుజె (ఐజెయు) మాడ్గుల అధ్యక్షులు చాట్ల యాదగిరి, మాజీ అధ్యక్షులు ఆర్. నర్సింహ్మలు కలకొండ గ్రామానికి చేరుకొని శశివర్ధన్, ఆయన కుటుంబీకులను పరామర్శించారు. ఈ సందర్భంగా భీమయ్య ప్రజాపతి మృతిప ట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. అదే విధంగా మండలంతో పాటు వివిధ ప్రాంతాల కుమ్మర సంఘం నాయకులు శశివర్ధన్‌ను పరామర్శించారు.

# సంప్రదాయ కాంగ్రెస్ కార్యకర్తలకు అన్యాయం జరుగుతుంది

**● రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీసెల్ ఉపాధ్యక్షులు జలపల్లి నరేందర్**



శంషాబాద్ మేజర్ న్యూస్ (నవంబర్ 02) : రాష్ట్రవ్యాప్తంగా ఏళ్ల తరబడి ఉన్న సంప్రదాయ కాంగ్రెస్ కార్యకర్తలకు నేడు పూర్తిగా అన్యాయం జరుగుతుందని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు జెల్పల్లి నరేందర్ అన్నారు. నిన్న శంషాబాద్‌లో జరిగిన కాంగ్రెస్ పార్టీ సామాజిక ఆర్థిక విద్య ఉపాధి కులగనన కార్యక్రమాన్ని నిర్వహించిన. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... తెలంగాణ రాష్ట్రంలో గాని భారతదేశ వ్యాప్తంగా 90 శాతం ఉన్న బడుగు బలహీన వర్గాలకు సరైన న్యాయం జరగటం లేదు కొద్దిపాటి రెం డు మూడు శాతం ఉన్న సామాజిక వర్గాలకు అన్ని విధాల లబ్ధి చేకూరుతుందని ఈ సందర్భంగా ఆయన కరాకండిగా అన్నారు. కులగనగా తప్పకుండా జరగవలసినది తద్వారా బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరగవలసింది అది అనుగుణంగా ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్త దగ్గరుండి సద్విని సద్విజయం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు . అదేవిధంగా నేడు రాష్ట్రంలో ఇతర పార్టీల్లో గెలిచి ఎమ్మెల్యేలు గానీ ఎంపీలు గాని వచ్చి కలిసిన సందర్భంగా సంప్రదాయంగా ఉన్నటువంటి కార్యకర్తలకు వారి వల్ల తీవ్రంగా అన్యాయం జరుగుతుందని ముక్కుసూటిగా కరగకండిగా ఆయన మంత్రి శ్రీధర్ బాబు ముందు వెల్లడించారు. పాతవారిని కలుపుకొని పోకుండా సొంత నిర్ణయాలు చేస్తూ వాళ్ళు అజమానియాసి చెలాయిస్తున్నారని మంత్రి ముందు నరేందర్ తెలిపారు. పార్టీలో అందరినీ కలుపుకొని పోయినప్పుడు మాత్రమే ప్రజలకు సరైన న్యాయం చేస్తామని నరేందర్ ఈ సందర్భంగా అన్నారు. దిశగా పార్టీ పెద్దలు నాయకులు ఆలోచించాలని సూచించారు.

# యువకుడు అదృశ్యం



అదృశ్యమైన వ్యక్తి పోటో ఫైల్

కందుకూరు, మేజర్‌న్యూస్ ( నవంబర్ 02): యువకుడు అదృశ్యమైన సంఘటన కందుకూరు పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు అయింది. యువకుని భార్య గుద్దటి జ్యోతి ఫిర్యాదు మేరకు సీఐ కె.సీతారాం తెలిపిన వివరాల ప్రకారం నర్సాపూర్ గ్రామం, ధారూర్ మండలం, వికారాబాద్ జిల్లాకు చెందిన కావలి నాగభూషణ్ వయస్సు 25 సంవత్సరాలు కందుకూరు మండల కేంద్రంలోని ఎస్‌వీఎస్ వెంచర్‌లో సూపర్‌వైజర్‌గా పని చేస్తున్నాడు. గత నెల 29 వ తేదిన కందుకూరు ఎక్స్ రోడ్డులో రామాజిపేట వెళ్లడానికి బస్సు ఎక్కినాడు.అతను ఇంటికి వెళ్లలేద ని ఫోన్ చేసిన స్విచ్ ఆఫ్ వచ్చిందని నాగభూషణ్ భార్య జ్యోతి శనివారం ఫిర్యాదు చేసినట్లు పోలీసులు తెలిపారు. కేసునమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నామని, ఆచూకి లభిస్తే కందుకూరు పోలీస్‌స్టేషన్ 87126 62687 నంబర్‌కు సమాచారం అందించాని సూచించారు.

# సభ్యత్వ నమోదుకు విశేష స్పందన



చౌదరిగూడ, మేజర్ న్యూస్ (నవంబర్2): బీజేపీ సభ్యత్వ నమోదుకు గ్రామాల్లో విశేష స్పందన వస్తుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ వర్గ సభ్యులు అందె బాబయ్య తెలిపారు. మండల పరిధిలోని గుంజల్ పహాడ్, జాకారం గ్రామాల్లో శనివారం మండల పార్టీ అధ్యక్షుడు బోయ కుర్మయ్య ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రధాని మోడీ చేస్తున్న నిస్వార్థ సేవ పేద ప్రజలకు అందిస్తున్న సంక్షేమ ఫలాలు సబ్సిడీపై సిలిండర్లు, ఉచిత రేషన్, ఉచిత తాగు నీరు వల్ల అందరూ బీజేపీ కి మద్దతు తెలుపుతున్నారు అన్నారు. కార్య క్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కమ్మరి భూపాలా చారి, సహా సభ్యత్వ ఇన్చార్జి కందూరి మనోహర్ రెడ్డి, మారుతి చారి, శ్రీశైలం, యాదయ్య, నరేష్, వెంకటేష్ తదితరులు ఉన్నారు

# బుద్వేల్‌లో ఘనంగా సదర్ సమ్మేళనం

## నిర్వహించిన అఖిల భారత యాదవ సంఘము

రాజేంద్రనగర్ (మేజర్ న్యూస్ )రాజేంద్ర నగర్ డివిజన్ బుద్వేల్ శివంజనేయ గుడి వద్ద సదర్ సమ్మేళనం నిర్వహించిన యాదవ సంఘము సభ్యులు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ పట్లోలా కార్తీక్ రెడ్డి పాలుగోన్నారు ఈ సందర్బంగా యాదవ సోదరులు దున్నపోతును అలంకరించి బ్యాండ్ బాజాతో ఉరేగించారు ఈ కార్యక్రమం లో యాదవ సోదరులు వివిధ రాజకీయ పార్టీ నాయకులు కార్పొరేటర్ సాగర్ గౌడ్ పోరెడ్డి ధర్మారెడ్డి ముక్కార్ యాదవ్ చిన్న గౌడ్ సాజిద్ భాయ్ శ్రవణ్ రవీందర్ దాస్ తదితరులు పాలుగోన్నారు.



# పడిపశువులను పూజించే గొప్ప సంస్కృతి మన భారతదేశం

### బీజేపీ కాంటెస్టేడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాసరెడ్డి



రాజేంద్రనగర్ (మేజర్ న్యూస్ )రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్దేవపల్లి విలేజ్‌లో నిర్వహించిన అఖిలభారత యాదవ్ సంఘము సదర్ సమ్మేళన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కంటెస్టెంట్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పాడిపశులను పూజించే గొప్ప సాంస్కృతి మన భారతదేశంలో ఉందని ఈ యొక్క గొప్ప సాంస్కృతిలో భాగంగా యాదవ సోదరులు దున్న రాజులకు పూజలు చేయడం ఈ పండుగ వాతావరణంలో దున్న రాజులను కొలవడం ఆటపాటలతో ఇంత పెద్ద కార్యక్రమం నిర్వహించడం కనులు పండుగ ఉందని తెలియజేయడం జరిగింది తనను ఒక కుటుంబ సభ్యునిగా భావించి ముఖ్యఅతిథిగా ఈ కార్యక్ర మానికి పిలిచినందుకు ఇంత పెద్ద ఎత్తున కార్యక్రమం నిర్వహిస్తున్నందుకు యాదవ్ కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో యాదవ్ కమిటీ సభ్యులు యువకులు పాల్గొనడం జరిగింది.

# రావిచెడ్‌లో గుండెపోటుకు గురై కాంగ్రెస్ కార్యకర్త మృతి



మృతిచెందిన ఖదిర్ (ఫైల్ ఫోటో)

కడ్తాల్, మేజర్‌న్యూస్(నవంబర్ 02): కడ్తాల్ మండల పరిధిలోని రావిచెడ్ గ్రామంలో కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త మృతి చెందిన ఘటన శనివారం చోటు చేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. రావిచెడ్‌కు చెందిన కదిర్ (38) శుక్రవారం రాత్రి భోజనం చేసి ఇంట్లో నిద్రిస్తున్నారు. శనివారం మధ్యాహ్నం వరకు డోర్ తీయక పోవడంతో కుటుంబ సభ్యులు డోర్ పగులగొట్టి చూడగా అప్పటికే ఖదిర్ మృతి చెంది వున్నాడు. గుండెపోటుతో మృతి చెంది ఉండవచ్చని స్థానికులు అనుమానిస్తున్నారు. గ్రామంలో అందరితో కలిసిమెలిసి ఉన్న ఖదీర్ మృతితో గ్రామంలో విషాధచాయలు అలుముకున్నాయి.

ఖదీర్ మృతదేహానికి డిసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహా, మాజీ సర్పంచి విఠలయ్య గౌడ్, డాక్టర్ శ్రీనివాస్, స్థానిక నాయకులు నివాళి అర్పించారు.